# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ఏలూరు | సంపుటి:01 | సంచిక:29 | ఆదివారం | జనవరి 12, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru , Kakinada, Kadapa,Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




పాడి పరిశ్రమ అభివృద్దే లక్ష్యంగా గోకులాల నిర్మాణం

2

## గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు



అమరావతి: గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. తాడేపల్లిలో సిఎం నివాసంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కానుందని తెలిపారు. ఈ హైడ్రోజన్తో ఎరువులు, రసాయనాలు తయారవుతా యని పేర్కొన్నారు. హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని వివరించారు.గ్రీన్కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్ను టేకోవర్ చేయనుందని చెప్పారు చంద్రబాబు. ఇక్కడ గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తామన్నారు. . ఈ ప్లాంట్ కోసం ఆ సంస్థ రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నదన్నారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్డ్ గ్యాస్ తయారీకి 500 కేంద్రాలు పెడుతోందని, ఒక్కో కేంద్రానికి రూ.130 కోట్లు పెట్టుబడి పెడుతున్నారని వివరించారు. . బయోగ్యాస్ కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఈ గ్యాస్ తయారవుతున్నదని వెల్లడించారు. గడ్డి పెంచడానికి ఎకరాకు రూ.30 వేలు కౌలు రైతులకు రిలయన్స్ చెల్లించనుందన్నారు.

బెంగళూరు సంస్థ స్వాపింగ్ బ్యాటరీల మోడల్ ను కుప్పానికి తెచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు. సూర్యఘర్ అమలులో ఉన్న ఇళ్ల యజమానులకు స్వాపింగ్ బ్యాటరీల ఛార్జింగ్ డబ్బు చెల్లిస్తారన్నారు. దీంతో వారికి అదనపు ఆదాయం చేకూరనుందని పేర్కొన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నామని,. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు.

## హోటల్‌ను దౌర్జన్యంగా లాక్కున్న గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులు

-వారసత్వంగా వచ్చిన భూమి కబ్జా చేశారంటూ మహిళ ఆవేదన

-ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమస్యలు మొరపెట్టుకున్న బాధితులు

-టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు అందుకున్న సీఎం

-అన్నక్యాంటీన్‌కు విరాళం ఇచ్చిన దాతలు



2

## అందుకే నేను ప్రతీ సంక్రాంతికి మా ఊరికి వెళ్తున్నా: సీఎం చంద్రబాబు

2

## అవసరమైతే ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను తీసుకోండి - సీఎం చంద్రబాబు

## పుస్తకాలు కొనుగోలు చేసిన పవన్ కళ్యాణ్

చట్టాలు, చరిత్ర, రాజకీయ, పబ్లిక్ పాలసీ, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ, వృక్ష సంబంధిత పుస్తకాలపై ప్రత్యేక ఆసక్తి

తెలుగు సాహిత్యం, అనువాద సాహిత్యం, నిఘంటువులు, ఆధ్యాత్మిక సంబంధిత రచనలు పరిశీలన

## చీ...ఛీ.. ఎంత సిగ్గుచేటు..

-ఇది సమాచార శాఖకు సంకెళ్లేనా?

-మాజీ సమాచార శాఖ కమీషనర్ కు జైలు తప్పదా!

-తుమ్మా చేసిన తప్పులకు తగిన మూల్యం తప్పలేదు గా..

-విజయకుమార్ రెడ్డి విజయ గాధలో ఇదొక ధీన గాదేగా..

--ప్రభుత్వాలు శాస్వితం.. పధకాలు శాస్వితం.. అధికారమే శాస్వితం కాదన్నది కనిపించకపోయే..

-నోట్ల కట్టలకు కక్కుర్తి పడితే తప్పవుగా కటకటాలు..

-చిన్న పత్రికలపై చిన్న చూపే..

-అక్రెడిషన్ లో అన్నీ అడ్డగోలు వ్యవహారాలే..

-ఐదు సంవత్సరాల అన్యాయానికి తప్పని అగచాట్లు..

-హైకోర్టు లో లభించని ఊరట..

-సుప్రీం గడప తొక్కుతారా..ఈ లోపే జైలుకు తీసుకెళ్తారా..

-కూటమి ప్రభుత్వం లో కుట్రలు బట్ట బైలు..

-అధికారులు ఇక నైన ఆలోచన చేయండి..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో







## గ్రీన్ కో ప్రాజెక్ట్ దేశంలోనే అద్భుతమైంది

2

-ఐటీ రంగం తర్వాత గ్రీన్ ఎనర్జీపై సీఎం ఫోకస్


-గాలి, నీరు, సౌర కాంతితో విద్యుత్

-ప్రభుత్వ భూముల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్..

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శలు ఖండిస్తున్నాం

2

వీడియో ద్వారా తెల్చి చెప్పిన భూమన కరుణాకర్‌రెడ్డి




# ఇద్దరు-ఇద్దరే

-ధర్మాజీగూడెంలో అక్రమ రేషన్ రైస్ దొంగలు

-నేను ప్రజా ప్రతినిధిని అని ఒకరు

-ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ సిబ్బందికి నేను ఎంత చెప్తే అంత అని ఒకరు

-ఒకరు లారీలు దాటిస్తారు, ఇంకొకరు రైస్ కొనుగోలు చేస్తారు

-కూటమి లక్ష్యానికి తూట్లు పొడుస్తున్న చోద్యం చూస్తున్న అధికారులు

(మత్తే బాబి, ప్రజాభూమి స్పెషల్ కరెస్పాన్డెంట్,ఏలూరు)

రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేస్తామంటూ చేసిన హంగామా ప్రకటనలకే పరిమితం అయ్యిందా?ఊరురా రేషన్ బియ్యం అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయా? వివరాల్లోకి వెళ్తే ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం ధర్మాజీగూడెం మరియు లింగపాలెం మండలంలో పెద్ద ఎత్తున సాగుతున్న ఈ రేషన్ మాఫియా సామ్రాజ్యం అక్రమ రవాణాలు అర్ధరాత్రి వేళల్లో సింగగూడెం,నరసన్నపాలెం,కొత్తపల్లి ప్రాంతాలలో గుట్టు చప్పుడు కాకుండా పెద్ద ఎత్తున అక్రమ రైస్ వ్యాపారం సాగిస్తున్నారు,గతంలో సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయిన నరసన్నపాలెంకు చెందిన ఒక ప్రజా ప్రతినిధి ఈ మొత్తం అక్రమ రైస్ వ్యాపారానికి అసలు సూత్రధారిగా తెలుస్తోంది ధర్మాజీగూడెంలో ఉండే తంబీ అనే వ్యక్తి నరసన్నపాలెం ఈ అసలు సూత్రదారికి ప్రధాన అనుచరుడుగా ఉంటూ లింగపాలెం మండలంలో ఇంటింటికి తిరిగి సేకరించి వాటిని తనకు అనుకూలమైన కిరాణా దుకాణాల వద్ద టన్ను చొప్పున నిల్వచేసి వాటిని అర్ధరాత్రి వేళల్లో బడా దోస్తు, ఇంట్రా వంటి వ్యాన్లలో ఒక ట్రిప్పు 4 టన్నులు చొప్పున సుమారు

మిగతా 2లో

ప్రజాభూమి

## ఇద్దరు - ఇద్దరే

మొదటిపేజీ తరువాయి
రోజుకు 20 టన్నులు రేషన్ బియ్యం లింగపాలెం మీదుగా చాట్రాయి వయా విస్సన్నపేట తరలిస్తున్నారు, ఇలా పెద్ద మొత్తంలో నెలకు 200 టన్నులుకు పైగా బియ్యం అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు,ఇంతా జరుగుతున్న అధికారులు స్పందించకపోవడం గమనార్హం,గతంలో సివిల్ సప్లయిస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారనే భయం కాస్తో కూస్తో ఉండేది.ప్రస్తుతం ఆ భయం కూడా పోయినట్లుగా ఉందన్నట్లుగా రేషన్ రైస్ వ్యాపారం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంను ఇలా పక్కదారి పట్టించి మూడు పువ్వులు ఆరుకాయలుగా అక్రమ బియ్యం వ్యాపారం సాగిస్తున్నారు.ఇకనైనా రెవెన్యూ పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి ఇటువంటి అక్రమ రవాణాను అరికట్టి ఇలా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అందుకే నేను ప్రతీ సంక్రాంతికి మా ఊరికి వెళ్తున్నా: సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
తెలుగు ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ఆయన ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు మీడియాతో ముచ్చటించారు. పండుగ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఊరు వెళ్లి అందరితో కలవటం అలవాటు చేసుకోవాలన్న సీఎం, తాను అందుకే తమ ఊరికి ప్రతీ సంక్రాంతికి వెళ్తున్నానని తెలిపారు. సమాజంలో పై స్థాయిలో ఉన్నవారు దీనిని పాటిస్తే, మిగిలిన వారికి అది ప్రేరణ అని అన్నారు.తాను తమ ఊరు వెళ్లే సంప్రదాయానికి భువనేశ్వరే కారణమని గుర్తుచేశారు. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి మొదలు పెట్టిన ఈ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటిస్తున్నామని తెలిపారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ఒకచోట అంతా కలవటం, మాట్లాడుకోవడం ఎంతో అవసరమని సీఎం స్పష్టం చేశారు.మనం ఆనందంగా పండుగ చేసుకునేటప్పుడు ఆ ఊరిలో పేదవారు కూడా ఆనందంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. పేదవాడికి చేయూతనిచ్చి నిలబెట్టాల్సిన బాధ్యత మిగిలినవారిపై ఉందని అన్నారు. ఈ విధానం ప్రోత్సహించటానికే పీ4 కాన్సెప్ట్ పేపర్‌ను ఆదివారం విడుదల చేస్తామని, దీనిపై అన్ని స్థాయిల్లో చర్చ జరిగాక అమల్లోకి తెస్తామని వెల్లడించారు. పీ4 విధానం బాగా చేసిన వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.ఎప్పుడూ లేని విధంగా ఈసారి సంక్రాంతి రద్దీ ఎక్కువగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారన్న సీఎం, రద్దీ నియంత్రించటానికి కలెక్టర్లతో మాట్లాడతానని అన్నారు. ముఖ్య నగరాలకు చేరుకున్న వారిని స్వగ్రామాలకు చేర్చేందుకు కళాశాలలు, పాఠశాలల బస్సులు ఏర్పాటు సూచనను పరిశీలిస్తామన్నారు. గత సంక్రాతితో పోల్చితే చాలా వరకూ రహదారులను మెరుగుపరిచామన్న సీఎం, వచ్చే నెలాఖరుకు మిగిలిన రహదారులు బాగుచేస్తామన్నారు. ప్రజల మధ్య సత్సంబంధాలు పెంచేందుకు పండుగలు ఓ వారధి కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పరంగానూ హ్యాపీ సండే లాంటి కార్యక్రమాలు ఈ సారి గ్రామ స్థాయిల్లోనూ ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## అవసరమైతే ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను తీసుకోండి: సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
సంక్రాంతికి పెద్దసంఖ్యలో పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు ఏపీకి తరలివస్తున్నారు. సొంత గ్రామాలకు వస్తున్న లక్షలమంది ప్రయాణికులకు సరిపడా బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ప్రయాణికుల రద్దీతో విశాఖ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం సహా పలు నగరాల్లోని బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలోనే పండగకు వచ్చే ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది.ఇందులో భాగంగా ప్రైవేట్, స్కూళ్లు, కాలేజీల బస్సులను తీసుకోవాలని చంద్రబాబు పేర్కొన్నారు. తద్వారా ప్రయాణికులను ప్రధాన పట్టణాల నుంచి పల్లెలకు పంపే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఆయన అందులో వచ్చిన సూచనపై సమీక్షించి వెంటనే ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.ఫిట్‌నెస్ ఉన్న బస్సులను ఆర్టీసీ ద్వారా నడిపి ప్రజలకు ప్రయాణ కష్టాలు లేకుండా చూడాలని చంద్రబాబు సూచించారు. తీవ్ర రద్దీగా ఉన్న రూట్లతో ఈ తరహా బస్సులతో కొంత మేర ప్రజలకు సౌకర్యం కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రజలను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు పంపే ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు సూచనలు చేశారు.మరోవైపు గ్రామ, వార్డు సచివాలయాలను క్రమబద్ధీకరిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 2500లోపు జనాభా వరకూ ఒక తరహా సచివాలయం, 2500-5000ల జనాభా వరకూ ఒక తరహా, 5000లు పైబడిన వాటిని మరో జాబితాలోకి తెస్తామని పేర్కొన్నారు. అందుకనుగుణంగా ఉద్యోగులను సర్దుబాటు చేస్తామని చెప్పారు. మిగిలిన వారిని సంబంధిత శాఖలకు అటాచ్ చేయనున్నట్లు వివరించారు. చిత్తూరు జిల్లాని ఉదాహరణగా తీసుకుని సమీక్షిస్తే ఆ జిల్లా నుంచి స్థూల ఉత్పత్తి 2 శాతం మాత్రమే వ్యవసాయం నుంచి వస్తోందన్నారు. 18 శాతం పాడిపరిశ్రమ, మరో 18 శాతం ఉద్యానవన పంటల ద్వారా వస్తున్నట్లు తెలియజేశారు. కానీ చిత్తూరు జిల్లాలో వ్యవసాయ శాఖలో ఎక్కువ ఉద్యోగులు ఉన్నారన్న సీఎం ఈ తరహా అధ్యయనాల ద్వారా ఉద్యోగుల సర్దుబాటు చేస్తున్నామని వెల్లడించారు.

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శలు ఖండిస్తున్నాం

### వీడియో ద్వారా తేల్చి చెప్పిన భూమన కరుణాకర్‌రెడ్డి

ప్రజాభూమి తిరుపతి:
తన వీడియో రిలీజ్ ద్వారా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఉద్దేశించి వైయస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఏమన్నారంటే..:
'మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాపై చేసిన ఆరోపణలు దారుణంగా ఉన్నాయి. నిజానికి మీ నిర్వాకం వల్ల 6గురు మరణిస్తే, నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాల్సింది పోయి, జగన్ గారిపై ఆరోపణలు చేశారు. ఇది కచ్చితంగా మీరు స్థాయి దిగజారి మాట్లాడటమే. ఇంత హీనంగా మాట్లాడగలనని మీకు మీరు నిరూపించుకున్నారు. మీ మాటలతో తొక్కిసలాటలో మరణించిన వారి బంధువులు, క్షతగాత్రులను దారుణంగా అవమానించారు'.'తొక్కిసలాట బాధితులపై సానుభూతి చూపాల్సింది పోయి, పరామర్శించి ఆర్థిక సాయం చేయాల్సింది పోయి, మేం డబ్బులిచ్చి మిమ్మల్ని తిట్టించడానికి వాడుకున్నామనడం రాజకీయం కాదా?. దీన్ని బట్టే ఎవరు రాజకీయం చేస్తున్నారో తేటతెల్లం అవుతోంది. మీకు క్షతగ్రాత్రుల మీద కూడా సదభిప్రాయం లేదని అర్థమవుతోంది. వారు మీ గురించి మాట్లాడలేదని మీరు ఇలా మాట్లాడుతారా? మీ అస్తిత్వానికి ఇబ్బంది వస్తుందని ఇలా ఆరోపణలు చేస్తారా?'. 'మాజీ ముఖ్యమంత్రి వస్తుంటే ట్రాక్టర్లు అడ్డుపెట్టి అడ్డుకోవాలనుకోవడం దారుణం కాదా?. కనీస భద్రత ఇవ్వాలని కూడా తెలియదా?. జగన్‌గారు ఆస్పత్రికి వస్తున్నారని తెలిసి కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అంతసేపు అక్కడెందుకు ఉన్నారు?. అది కావాలనే ఉద్దేశపూర్వకంగా చేసింది కాదా?. జగన్ గారు ఆసుపత్రికి రాకుండా కుట్ర చేసిన మాట నిజం కాదా?'.'మిమ్మల్ని తిట్టించడం కోసం మేం ఆస్పత్రిలో డబ్బులిచ్చామన్నది సీసీ కెమెరాలో రికార్డైడిందని అంటున్నారు కదా?. ఆనం రామనారాయణ రెడ్డికి సవాల్ చేస్తున్నాం. తొక్కిసలాట క్షతగాత్రులతో మిమ్మల్ని తిట్టించడం కోసమే మేము వారికి డబ్బులు ఇచ్చామంటున్నారు కదా!. ఒకవేళ అది నిజమైతే, మీకు నిజంగా దేవుడిపై భక్తి కలిగి ఉంటే మేం కేవలం మిమ్మల్ని తిట్టించడం కోసమే తొక్కిసలాట క్షతగాత్రులకు డబ్బులిచ్చినట్లు మీరు నిరూపించాలి. ఆ పని చేయలేకపోతే వెంటనే మీ పదవికి రాజీనామా చేయాలి'.'నిజానికి జగన్‌గారు వచ్చేవరకు మమ్మల్ని ఆసుపత్రివైపు మీ పోలీసులు, అధికార గణం వెళ్లనీయలేదు. ఆ విషయం గుర్తుంచుకొండి. చంద్రబాబు పాలనపై ప్రజలకు ఏ అభిప్రాయం ఉందో ఇప్పటికే అందరికీ అర్థమవుతోంది. మీరు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నా.. మీ పార్టీలో ఎవరూ గుర్తించడం లేదనే మీరు, ఇలా ఆరోపణలు చేశారనేది స్పష్టంగా అర్థమవుతోంద'ని భూమన అన్నారు.

## హోటల్‌ను దౌర్జన్యంగా లాక్కున్న గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
'2014లో స్పీకర్‌గా ఉన్న సమయంలో కోడెల శివప్రసాద్ రావు నరసరావుపేట బస్టాండ్ ఎదురుగా ఉన్న మార్కెట్ యార్డులో షాపు ఏర్పాటుకై కొంత స్థలం ఇచ్చారు. అందులో చిన్నపాటి టిఫిన్ హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నా. కానీ 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక హోటల్‌పై కన్నేసిన అప్పటి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మనుషులు దౌర్జన్యంగా లాక్కున్నారు. భర్తను కోల్పోయి ఏ ఆధారం లేని నా లాంటి అభాగ్యురాలు నుంచి దౌర్జన్యంగా హోటల్ లాక్కున్న వైసీపీ నేతలు సుబ్బారెడ్డి, లక్షణ్‌రెడ్డిపై చర్యలు తీసుకుని నా హోటల్ నాకు అప్పగించేలా చేయండి' అని వీరవల్లి వెంకాయమ్మ అనే మహిళ సీఎం చంద్రబాబుకు విన్నవించారు. హోటల్ దగ్గరకు వెళ్లిన ప్రతిసారీ దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థికసాయం అందించారు. దివ్యాంగులు, వృద్ధులు, ఇతర బాధిత వర్గాల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. పల్నాడు జిల్లా, దుర్గి మండలం, మంగాపురంలో తనకు వారసత్వంగా వచ్చిన ఐదెకరాల పొలంలోకి గ్రామంలోని కొందరు వ్యక్తులు దిగనీయకుండా దాడికి పాల్పడుతున్నారని, గతంలో తన తల్లిని కూడా చంపారని మాచర్లకు చెందిన యరిపల్లి ముత్యాలమ్మ సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. 2009లో కూడా ఒకసారి తనను చంపేందుకు కుట్ర పన్నారన్నారు. పొలం సమస్యపై దుర్గి ఎమ్మార్వోను ఆశ్రయించినా ఎటువంటి చలనం లేదని వాపోయారు. బాధితుల సమస్యలు విన్న సీఎం పరిష్కారానికి హామీ ఇచ్చారు. అన్నక్యాంటీన్‌కు విరాళాలు అన్నక్యాంటీన్‌కు మొక్కపాటి శేషగిరిరావు, రాధాకృష్ణ అనే ఇద్దరు దాతలు రూ.1 లక్ష చొప్పున విరాళం ఇచ్చారు. చెక్కులను సీఎం చంద్రబాబుకు అందించారు. పేదల కడుపు నింపే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వానికి మద్ధతుగా ముందుకొచ్చినందుకు శేషగిరిరావు, రాధాకృష్ణను సీఎం చంద్రబాబు అభినందించారు.

## గ్రీన్ కో ప్రాజెక్ట్ దేశంలోనే అద్భుతమైంది

ప్రజాభూమిప్రతినిధి,పిన్నాపురం
పిన్నాపురంలోని గ్రీన్‌కో ప్రాజెక్టు వల్ల రాష్ట్రంతోపాటు దేశానికే మంచిపేరు వస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదని అన్నారు. కర్నూలు జిల్లా పిన్నాపురంలో పవన్ విస్తృతంగా పర్యటించారు. హెలికాప్టర్ ద్వారా గ్రీన్‌కో సోలార్‌పవర్ ప్రాజెక్టును పరిశీలించారు.పిన్నాపురం వద్ద ప్రపంచంలోనే అతిపెద్దదైన గ్రీన్‌కో సోలార్ పవర్ ప్రాజెక్టు అని తెలిపారు. గ్రీన్‌కో దేశంలో రూ.లక్షన్నర కోట్లు పెట్టుబడి పెడుతోందని అందులో మన రాష్ట్రంలో రూ.35 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నారని వెల్లడించారు. గ్రీన్‌కో సోలార్‌పవర్ కంపెనీ వల్ల లక్షల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. మొత్తం 2,800 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని పవన్ కల్యాణ్ వివరించారు.ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ భూమిపై రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం వచ్చిందని ఆ వివాదాన్ని పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించామని తెలిపారు. ఇంత భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. గ్రీన్‌కో కంపెనీకి అంతర్జాతీయంగా మంచి పేరుందని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం కానుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుకు తగిన సహకారం అందించాలని కోరారు.గ్రీన్‌కో కంపెనీ పిన్నాపురంలో ఇప్పటికే రూ.12 వేల కోట్లు పెట్టుబడి పెట్టిందిని అలానే మరో రూ.10 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుందని పవన్ కల్యాణ్ వివరించారు. ఈ ప్రాజెక్టు వల్ల జిల్లాకు, రాష్ట్రానికే కాదు దేశానికీ మంచిపేరు వస్తుందని కొనియాడారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా పలు కార్యక్రమాలు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. పాఠశాలలు, సేంద్రియసాగు, గోవుల సంతతి పెంచేలా చూడాలని పవన్ పిలుపునిచ్చారు. 50 వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రీన్‌కో కంపెనీకి పవన్ కల్యాణ్ ధన్యవాదాల తెలిపారు. కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసిందని అందుకు నెల్లూరులో రూ.36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చిందని తెలిపారు. ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉందని అన్నారు.అటవీ భూముల అన్యాక్రాంతంపై త్వరలోనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించే యోచన చేస్తున్నట్లు పవన్‌క ల్యాణ్ తెలిపారు. వైఎస్సార్సీపీ నేతలు అటవీ భూములను ఆక్రమించుకున్నారనే వార్తలపై ఆయన స్పందించారు. త్వరలోనే కడప, అన్నమయ్య జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆక్రమణకు గురైన అటవీ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు.



## పలాసలో కుమ్మేస్తున్న మంచు చలి తీవ్రత

ప్రజాభూమి పలాస:
జిల్లా వ్యాప్తంగా రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు నెలకొంటున్నాయి శనివారం తెల్లవారుజాము నుంచి విపరీతంగా పగమంటూ కుమ్మేస్తుంది ఓవైపు చలి తీవ్రత కూడా పెరగడంతో వృద్ధులు చిన్నారులు చలికి వనికి పోతున్నారు ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు ఈ మంచు ముసుగులో తో పొలాలకు వెళ్లే రైతులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారు రోడ్లపై రాకపోకలు సాగించే వారికి ఎదురుగా వచ్చిన వాహనాలు కనిపించక లైట్లువేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది పలాస పరిసర ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రత 14 డిగ్రీలు చేరుకుంది మామిడి పంటలు పూత సమయం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు

## పుస్తకాలు కొనుగోలు చేసిన పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పుస్తకాలంటే అమితమైన ప్రేమ. పుస్తక ప్రియులైన పవన్ కళ్యాణ్ విజయవాడ బుక్ ఫెయిర్ ను శనివారం ఉదయం సందర్శించారు. దాదాపు రెండున్నర గంటలపాటు పలు పుస్తక కేంద్రాలకు వెళ్ళి పుస్తకాలు కొనుగోలు చేశారు. ప్రతి స్టాల్ లో పుస్తకాలను పరిశీలించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ పుస్తకాలు కొనుగోలు చేశారు. తెలుగు సాహిత్యానికి సంబంధించి పలు పుస్తకాలు పరిశీలించారు. ప్రముఖ రచయితల నుంచి యువ రచయితల వరకూ పలువురి రచనలను కొనుగోలు చేశారు. అదే విధంగా ప్రాచీన సాహిత్యంపై వెలువరించిన విశ్లేషణలు, పరిశీలన పుస్తకాలను ఎంచుకున్నారు. వీటితో అనువాద సాహిత్య పుస్తకాలు, నిఘంటువులు, ఆధ్యాతిక సంబంధిత రచనలు పరిశీలించి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా తనకు ఎంతో నచ్చిన 'మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' పుస్తకం చూసి ఎంతో సంతోషించారు. డా.విక్టర్ ఈ.ఫ్రాంకిల్ రాసిన ఈ పుస్తకం చదివితే నిరాశానిస్పృహలు అధిగమించి ఆశావాద భావన కలుగుతుందని చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో నాజీల నిర్బంధాల్లో ఉన్న ఫ్రాంకిల్ ఎలా భవిష్యత్ జీవితాన్ని నిలుపుకున్నాడో ఆ రచన తెలుపుతుందని చెబుతూ బహుమతిగా ఇవ్వడానికి ఉంటాయని ఎక్కువ సంఖ్యలో ఈ పుస్తకాలు కొనుగోలు చేశారు. అదే విధంగా భారతీయ చట్టాలు, చరిత్ర, రాజకీయ, పబ్లిక్ పాలసీ, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ, వృక్ష, పర్యావరణ సంబంధిత పుస్తకాలపై ప్రత్యేక ఆసక్తి చూపారు. ఉప ముఖ్యమంత్రి వెంట విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు, బుక్ ఫెయిర్ నిర్వాహకులు ఎమెస్కో విజయ్ కుమార్ టి.మనోహరనాయుడు, లక్ష్మయ్య, బాబ్జీ తదితరులు ఉన్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్దే లక్ష్యంగా గోకులాల నిర్మాణం

-పాడి, పంటల అభివృద్దే దేశాభివృద్ధి
-గోకులం పథకం కింద షెడ్లనిర్మాణానికి పశువుల పెంపకందార్లకు 90శాతం, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకందార్లకు 70 శాతం చొప్పున రాయితీలు
-ఉపాధి హామీ పథకం కింద రాయితీ
-పశుపోషకుల్లో ఆనందం రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు
-జిల్లాలో మూగజీవుల సర్వే చేయించి ఇంటింటికి వెళ్లి మూగజీవులకు నెక్కల మందులు పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం మాది..

ప్రజాభూమి ప్రతినిది,విజయవాడ (ఆగిరపల్లి)
తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. శనివారం ఆగిరపల్లి మండలము నెక్కలం గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం చెడ్డును రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందన్నారు. గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తోందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. పాడి రైతులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 90 శాతం సబ్సిటీ తో ప్రభుత్వం అందించే ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్క పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు వుల షెడ్ల నిర్మాణానికి రైతులు సహకరించి తద్వారా పశువుల పెంపకం అభివృద్దితో దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పశు సంవర్ధక శాఖ మరియు జాతీయ లైఫ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో ఔత్సాహిక రైతులకు, పశువుల పెంపకం దారులకు నిరుద్యోగులకు ప్రోత్సాహంగా ప్రభుత్వము అనేక రుణాలు అందజేస్తుందన్నారు.వీటిని ప్రతీ ఒక్క పశువుల పెంపకం రైతులు సద్విని యోగం చేసుకోవాలన్నారు.సన్న, చిన్నకారు రైతులు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక రుణాలను అంది పుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి రుణాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సన్న, చిన్న, కారు రైతులకు ప్రోత్సాహకరమైన ఋణాలు అందుబాటులో ఉన్నాయి అని వాటిపై అవగహన పెంచుకొని ఋణా లను పొందాలని తద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలని రైతులకు పిలుపు నిచ్చారు.రైతులకు, ఋణాలపై అవగహన మరియు వాటి లబ్ధిపై, వాటిని పొందే విధానంపై బ్యాంకర్స్, మరియు, అగ్రికల్చర్, ఇతర ప్రభుత్వ అధికారులు కలిసి ప్రతీ నెల ఒక మీటింగ్ ఏర్పాటు చేసి రైతులకు,ముఖ్యంగా పశువుల పెంపకం దారులకు ఋణాలను అందించే భాద్యత మీ పై ఉందని పశుసంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే ఆధునిక ప్రపంచంలో వ్యాపారంలో పోటీ పడాలంటే ఆధుని క టెక్నాలజీ జోడించి వ్యాపారం చేస్తే ఆర్థిక ఫలాలు లాభాలు అంది పుచ్చుకోవచ్చని మంత్రి సూచించారు. గొర్రెలు, మేకలు, పశువుల, మూగ జీవుల ఫామ్స్ నిర్మాణానికి కోటి రూపాయలు వరకు ఋణం 50 శాతం సబ్సిటీతో ప్రభుత్వం అందిస్తుందన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడి ఋణాలను విస్తృతంగా గ్రామ స్థాయిలో ప్రసారం చేయవలసిన బాధ్యత బ్యాంకర్స్, మరియు ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు.ఏ ఒక్క రైతులకు బ్యాంకర్స్ ఋణాలు ఇవ్వమని చెప్పిన పక్షంలో నా దృష్టికి తీసుకొస్తే తక్షణమే బ్యాంకర్స్ తో మాట్లాడి ఋణాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామ న్నారు. కార ్యక్రమ ంలో ,పశు సం వర్ధక అధికారులు, స్థానిక తెలుగుదేశం,కూటమి నాయకులు, తెలుగుదేశం నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్నకు ఘన నివాళులర్పించిన విఎంసి సిబ్బంది

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద వడ్డే ఓబన్నకు ఘన నివాళులర్పించారు. శనివారం ఉదయం అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి చంద్రశేఖర్, వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న ది అన్నారు. జయంతి సందర్భంగా అటువంటి మహనీయులని గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు ఈ కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించడం ఆనందకరం

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు సెక్రటరీ జనరల్ వెంకట కృష్ణయ్య యాదవ్**

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించడం ఆనందకరమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు సెక్రటరీ జనరల్ వెంకట కృష్ణయ్య యాదవ్ అన్నారు. తొలితరం స్వతంత్ర పోరాట సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండుగగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గాలు హర్షించదగ్గ విషయమని, ఒక బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా భారతదేశాన్ని బానిస సంకెళ్ల నుండి విముక్తి కల్పించేందుకు వడ్డే ఓవన్నగారి పోరాటాన్ని గుర్తించి గత 75 సంవత్సరాలుగా మరుగున పడి ఉన్న ఒక బీసీ నాయకుని చరిత్ర వెలుగులోనికి తెచ్చి గౌరవించి ఆయన దేశానికి చేసిన సేవను నేటి సమాజం స్మరించుకునే విధంగా నిర్ణయం తీసుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా కుడారై వెల్లుం శీర్ గోవిందా

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



స్థానిక పాతమార్కెట్ లొని రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలో భాగంగా శనివారం తిరుప్పావైలోని 27వ పాశురమైన కుడారై వెల్లుం శీర్ గోవిందా పఠనం చేశారు. తెల్లవారుజామున శ్రీదేవిభూదేవి సమేత రతనాల వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు చేసి ప్రత్యేకంగా అంకరించారు. ఉదయం 5 గంటలకు దీపాలు పట్టుకుని భక్తిగీతాలు ఆలపిస్తూ, గోవింద నామాలు పఠిస్తూ నగర సంకీర్తన చేశారు.. మహిళలు చేరుకుని ముగ్గులు వేసి దానిపై దీపాలు వెలిగించారు. శ్రీకృష్ణునికి ప్రీతిపాత్రకరమైన 508 మట్టి పాత్రల్లో బెల్లంపొంగలి పోసి నివేదించారు. ఆలయ ప్రాంగణంలో తిరుప్పావై పాశురాలను పఠించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి, అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాగా సోమవారం ఉదయం 11.00 గంటలకు గోదారంగనాయకుల స్వామివారి కళ్యాణం, రాత్రి 8 గంటలకు పాన్పుసేవ ఉంటుందని కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆలయ ట్రస్టు కమిటీ ప్రతినిధులు కోరారు.

# వైసిపి ప్రొద్దుటూరు పట్టణ, మండల అధ్యక్షుల నియామకం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ నూతన అధ్యక్షులను పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ప్రొద్దుటూరు మండల అధ్యక్షునిగా మార్తల ఓబుల్ రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు గా భూమిరెడ్డి వంశీధ రెడ్డి, రాజుపాలెం మండలానికికి బాన వెంకట కొండారెడ్డిని నియమించినట్లు అధిష్టానం తెలిపింది. కాగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో తమకు ఈ పదవిని అందించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డి కి, కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వివరించారు.

# నామినేటెడ్ పదవుల భర్తీలో జనసేన పార్టీకి స్థానం కల్పించాలి

**- జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్**

ప్రజాభూమి, వేంపల్లె



నామినేటెడ్ పదవుల భర్తీలో జనసేన పార్టీకి స్థానం కల్పించాలని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ నాయకుడు దాసరి రవిశంకర్ కోరారు. శనివారం టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి జనసేన పార్టీ కార్యకర్తలు పట్టుదలతో కృషి చేశారన్నారు. నామినేటెడ్ పదవులతో పాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా 40 శాతం మేర సీట్లు కేటాయించాలని విన్నవించారు. అలాగే జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్, వీరభద్ర, భాస్కర్ రెడ్డి, వేమకుమార్, జనసేన పార్టీ యువ నాయకులు నాగమల్లికార్జున, మహబూబ్ బాషా, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రిపురం మండల అధ్యక్షునిగా శ్రీకాంత్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)

సింహాద్రిపురం మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డిని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా పార్టీ కార్యాలయం నియామకాలు జారీ చేసింది . శ్రీకాంత్ రెడ్డి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేశారు.ఆయన నియామకం పట్ల సింహాద్రిపురం మండలంలోని నాయకులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తనపై నమ్మకంతో రెండవసారి వైసీపీ సింహాద్రి పురం మండల అధ్యక్షుడిగా నియమించినందుకు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. నాపై నమ్మకంతో పార్టీ పదవీ కట్టబెట్టినందుకు పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# గండిక్షేత్రం లో నిత్యాన్నదాన పథకానికి విరాళం

ప్రజాభూమి, చక్రాయపేట



నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరివిగా విరాళాలు అందజేయాలని గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కడప పట్టణానికి చెందిన కె. పవన్ కళ్యాణ్, వీరి కుటుంబ సభ్యులు కలిసి గండిక్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం లో ఉన్న నిత్యాన్నదాన పథకానికి 50,000 రూపాయల చెక్కును విరాళంగా ఇచ్చినట్లు ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అన్నదాన కార్యక్రమానికి విరివిగా విరాళాలు అందజేయాలని వారు కోరారు.

# వడ్డె ఓబన్న పోరాటం.. భావితరాలకు స్ఫూర్తి మార్గం- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాటం చిరస్మరణీయమని, భావితరాలకు స్ఫూర్తి మార్గమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ లక్ష్మీశ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం, ప్రజా ప్రయోజనాల కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఓబన్న పోరాటానికి సముచిత గుర్తింపునిచ్చి, ఆయన స్ఫూర్తిని ముందుతరాలకు అందించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వడ్డె ఓబన్న పేద రైతులు, గ్రామస్థుల హక్కులు కాపాడేందుకు, వారికి న్యాయం చేసేందుకు బ్రిటిష్ వారిపై పోరాటం చేశారన్నారు. ఓబన్న త్యాగాలను, సమాజానికి ఆయన చేసిన సేవలను



గుర్తుంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని.. ఆయన అందించిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, రాష్ట్రం, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఇన్‌ఛార్జ్ బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరోజు ముందుగానే సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న శ్రీసూర్య రాయ గ్రంధాలయం

**ఆటపాటలతో మహిళలతో ముగ్గులు. భోగిమంటలతో సంబరాలు ముస్తావు కాబోతుంది సూర్యరయ్య గ్రంథాలయం.**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో సూర్యోదయ గ్రంథాలయంలో ఒకరోజు ముందుగానే సంక్రాంతి పండుగ జరుపుకునే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి మహిళలు ముగ్గులు పోటీల్లో చిన్నారులు ఆటపాటలు భోగిమంటలు అలరించే విధంగా ఆప్యాయత అనురాగాలతో ఎడ్ల బండితో కోడిపందాలతో సిద్ధం చేస్తున్నారు కొండేపూడి శంకర్రావు అల్లవరపు నగేష్ మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ



ఆధ్వర్యంలో ఈ సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా ముందు రోజే ముస్తాబు చేస్తున్నారు అప్పుడే పండగ వచ్చేసిందా అన్నట్టుగా ఆశ్చర్యపోయే విధంగా తీర్చిదిద్దుతున్నారు మన పిఠాపురం సూర్యనారాయణ గ్రంథాలయం దగ్గర ఈ కార్యక్రమంలో బాదం సూర్య ప్రకాష్ వెన్నపు చక్రధర్ రావు పి సత్య రామచంద్రరావు ప్రసాద్ మాస్టర్ సింహాద్రి మాస్టారు రవీంద్రబాబు. సత్యప్రియ తదితరులు పాల్గొన్నారు.

# పలుప్రారంభోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి శనివారం నియోజకవర్గంలో పలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్నారు.

**పశువుల పెంపకం షెడ్డు ప్రారంభం**

మండలంలోని గోపవరం గ్రామంలో ప్రభుత్వ నిధుల సబ్సిడీ క్రింద నిర్మించిన పశువుల పెంపకం షెడ్డును ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్, స్థానిక నాయకులు లక్ష్మణ్, సుబ్బారావు, తాటి శ్రీను, కుళ్ళు శ్రీను, జిసి పుల్లయ్య,



దానియేలు, జగదీష్, అంజి, రమణ, డిష్ బాషా, దొడియం సుబ్బారెడ్డి, కాలే సుధాకర్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జక్కా జ్యోతి ఆహార ఉత్పత్తుల కేంద్రం**

పట్టణంలోని కొర్రపాడు రోడ్డులో పలు ఆహార పదార్థాల ఉత్పత్తులు తయారు చేసే జక్కా జ్యోతి ఆహార కేంద్ర



సంస్థను శనివారం ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆహార ఉత్పత్తుల కేంద్రంలో పనిచేసేందుకు పలువురికి ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజీలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



పట్టణంలోని రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్. తరునేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ టి. చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అలాగే సంక్రాంతి పండుగ విశిష్టతను సంప్రదాయాలను తెలియపరిచారు. అలాగే విద్యార్థినిలు అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి పండుగ ఉట్టిపడేటట్లు నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# మల్లేల గ్రామంలో గోకులాలను ప్రారంభించిన బీటెక్ రవి: ప్రజలకోసం పనిచేసే నాయకుడు దొరకడం రాష్ట్రానికి వరం

**పులివెందుల టిడిపి ఇంచార్జ్ బిటెక్ రవి**

ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)

సంపద సృష్టి విధానంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ముందుచూపుతో పని చేస్తున్నారని, నిత్యం ప్రజలకోసం ఆలోచించే అటువంటి వ్యక్తి రాష్ట్రానికి నాయకుడు కావడం నిజంగా ఆంధ్రప్రదేశ్ కు వరమని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకోసం నిర్మించిన గోకులం షెడ్లను అధికారులు , తొండూరు మండల ఇన్చార్జి శివ మోహన్ రెడ్డి , మల్లేల మాజీ సర్పంచ్ చింతకుంట నాగిరెడ్డి , మాజీ కో-ఆప్షన్ సభ్యుడు పందిల్లపల్లి సూర్యనారాయణ రెడ్డి ,టీడీపి కూటమి కుటుంబ నాయకులు, కార్యకర్తలతో కలిసి



శనివారం ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా ప్రారంభించినగోకులం షెడ్లు, కోళ్ల పెంపకం కోసం కోళ్ళ ఫారాలు నిర్మించడం జరిగిందని అన్నారు. స్థానిక రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. రైతులు వ్యవసాయంలో వినూత్న విధానాలు అవలంభించాలి, నానాటికీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సాగు చేపట్టాలని, తద్వారా అన్నదాతల ఆదాయం పెరుగుతుందన్నారు. కేవలం భూమినే నమ్ముకో కుండా, గేదెలు.. మేకలు.. కోళ్ల పెంపకం లాంటివి చేపట్టాలని, వాటికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై రుణాలు ఇస్తుంది అన్నారు. ఇటువంటి వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయార్జన దిశగా ఆలోచించాలి అన్నారు. గత ప్రభుత్వం ధాన్యం సేకరణలో కూడా అవినీతికి పాల్పడిందని, కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిపి, రైతులకు సకాలంలో డబ్బు చెల్లిస్తుంది అన్నారు. ప్రతి కుటుంబం ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో పలువురు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం.

**శ్రీకృష్ణ సేవ సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎస్పి**

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలో శ్రీకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణ సేవా సమితి ప్రతినిధులు అడక రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం డి.ఎస్.పియు నాగరాజుహాజరయ్యారు ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని శ్రీకృష్ణ సేవా సమితి ప్రతినిధులను ఈ కార్యక్రమానికి నేను కూడా పాల్గొనడం



చాలా సంతోషకరమని తెలిపారు. అడక రాజగోపాల్ మాట్లాడుతూ పలువురు శ్రీకృష్ణ సేవ సమితి కమిటీ సభ్యులు సహకారంతో తల్లి లేదా తండ్రి కోల్పోయిన విద్యార్థులకు ఆర్థికంగా వెనుకబడి చదువుకోడానికి ఇబ్బంది పడుతున్న వారిని పలువురిని గుర్తించి 5000 చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. గుమ్మ శిరీష, నాలి అశోక్, పల్లెబోయిన నాగమల్లేశ్వరి, వీరికి ఆర్థిక సాయం అందించారు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ అలానే పేదలకి సంక్రాంతి పండుగ సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ నాగ శేషు, వెటర్నరీ డాక్టర్ రమేష్, శ్రీరాములు, గోసు సుబ్బారావు, ఎక్సైజ్ శాఖ అధికారి రాధాకృష్ణ, గొర్రెల మండే అధ్యక్షులు ఐలయ్య, మాజీ ఎంపీపీ బాల గురవయ్య, దోర్నాల ఎంపీపీ గుమ్మ పద్మజ ఎల్లేష్, గుమ్మ రాజగోపాల్, పి లక్ష్మీనారాయణ, కాయకాకుల వెంకటేశ్వర్లు, గుమ్మ నాగార్జున, గుమ్మ అంకయ్య, బోరి గొర్ల గాలయ్య, అమరయ్య, మాజీ సర్పంచ్ నంబుల లక్ష్మయ్య, ఓపెన్ అయిన రామాంజనేయులు, లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు

# జూదక్రీడ వద్దు సాంప్రదాయ క్రీడ ముద్దు

**పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు**

ప్రజా భూమి తుని



సంస్కృతి, సాంప్రదాయాలు వైపు యువతను ఆకర్షింపజేసే లక్ష్యం గా పోలీసు శాఖ ఆటలు పోటీలు నిర్వహిస్తుంది.జూద క్రీడల వైపు వెళ్ళకుండా



సాంప్రదాయ క్రీడలపై ఆసక్తి పెంపొందించేం దుకు క్రీడా పోటీలను ఏర్పాటు చేసింది ఇందులో భాగంగా కోటనందూరులో యువతకు వాలీబాల్ పోటీలను ర్వహించింది.ముఖ్యఅతిధిగా విచ్చేసిన పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు పోటీలను ప్రారంభించారు ఈకార్యక్రమంలో రూరల్ సీఐ చెన్నకేశవ రావు, ఎస్సై రామకృష్ణ, మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు,వెలగా వెంకట కృష్ణారావు,పెదపాత్రుని శ్రీనివాస్,అంకారెడ్డి రాజశేషు తదితరులు పాల్గొన్నారు

# సంప్రదాయ బద్ధంగా కూడార్రై ఉత్సవం

ప్రజాభూమి భీమవరం



ధనుర్మాసం సందర్భంగా భీమవరం జెపి రోడ్డులోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సంప్రదాయ బద్ధంగా కూడార్రై ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ చైర్మన్ మంతెన రామ్ కుమార్ రాజు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు గోధాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అలయ ప్రాంగణంలో దాతలు భక్తుల సహకారంతో కూడార్రై ఉత్సవాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## రాధాకృష్ణ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో కుడార్రై ఉత్సవం.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



స్థానిక కొత్తపేటలోని రాధాకృష్ణ స్వామి ఆలయంలో పవిత్ర ధనుర్మాస సందర్భంగా భక్తులు కుడార్రై ఉత్సవం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కూచిపూడి రామకృష్ణ, నాగమణి దంపతుల ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు అనిపెద్ది రామకృష్ణ శర్మ, సందీప్ శర్మ ఆలయంలో స్వామివారికిప్రత్యేక అలంకరణ, వేదమంత్రోక్త సహితంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఆవు పాలతో ప్రత్యేకంగా తయారు చేయించిన కుడార్రై ప్రసాదాన్ని 108 పాత్రలతో స్వామివారికి నివేదన చేశారు. హైదరాబాదుకు చెందిన నిమ్మగడ్డ లక్ష్మీ తులసి అనే భక్తురాలు కుడార్రై ఉత్సవ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ, శ్రీరంగనాధునితో తన వివాహం జరిగితే ఆవు పాలతో తయారుచేసిన పాయసాన్ని( కుడార్రై) 108 గంగాళాలతో సమర్పించుకుంటానని గోదాదేవి మొక్కకుంది అని చెప్పారు. అయితే శ్రీరంగనాథంతో గోదాదేవి వివాహం అయిన వెంటనే గోదాదేవి శ్రీ రంగనాథునిలో ఐక్యమైపోయిందని, ఆ కారణం చేత గోదాదేవి ఆ మొక్కు చెల్లించలేకపోయిందని వివరించారు.కానీ ఈ మొక్కు సంగతి తెలుసుకున్న శ్రీ రామానుజుల వారు తిరుమల్లారిమ్ జూలయి అనే ప్రదేశంలో ఈ మొక్కును చెల్లించినట్లు పేర్కొన్నారు. అప్పటినుండి ధనుర్మాసం 27వ పాశురం సందర్భంగా కుడార్రై ఉత్సవాన్ని భక్తులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 27వ పాశురాన్ని గానం చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కుడార్రై ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కోడిపందాల నిర్వహణకు బరులు ధ్వంసం: అధికారుల సంయుక్త చర్యలు

ప్రజాభూమి, ఏలూరు



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో రెవెన్యూ మరియు పోలీస్ అధికారుల సంయుక్త చర్యలు చేపట్టబడ్డాయి.ఈ నేపథ్యంలో, పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో కోడిపందాల నిర్వహణకు ఏర్పాటు చేసిన బార్లను పోలీసు మరియు రెవెన్యూ అధికారులు జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పెదవేగి మండలం ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బడతాయని అధికారులు హెచ్చరించారుఈ కార్యక్రమంలో పెదవేగి తహసీల్దార్ భ్రమరాంబ, ఏలూరు త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు,పెదవేగి ఎస్సై రామకృష్ణ రాంబాబు,తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారుప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఉంగుటూరు మండలం - గొల్లగూడెం గోపీనాథ్పట్నంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు

ప్రజాభూమి, ఏలూరు



ఉంగుటురు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకి ప్రారంభోత్సవాలు చేసిన ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు , పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషద్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు.గొల్లగూడెం గ్రామంలో 33 లక్షల అంచనాలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. అనంతరం 90% ప్రభుత్వ సబ్సిడీ తో నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించడం జరిగింది.గోపీనాథపట్నం గ్రామంలో 15 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో బాధ్యతయతంగా వ్యవహరించాలి.

### జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ శంభు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



అటవీ శాఖ సిబ్బంది విధులు పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించాలని జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ శంభు అన్నారు. మండలంలోని కన్నాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని శనివారం డీఎఫ్ఓ శ్రీ శంభు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కన్నాపురం రేంజి కార్యాలయం సిబ్బంది పనితీరును, కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అక్రమ కలప రవాణాపై సిబ్బంది కనపరిచిన విధుల అప్రమత్తతపైఅభినందించారు అనంతరం పోలవరం మండలం కొరుటూరు కాటేజెస్ సందర్శన, పరిశీలన కోసం డీఎఫ్ఓ శ్రీ శంభు తరలి వెళ్లారు.

## రాష్ట్రం యావత్తు పోలవరం వైపు చూపించిన ఘనత బాలరాజుది

### జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి- రవి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



రాష్ట్రం యావత్తు పోలవరం వైపు చూపించిన ఘనత శాసనసభ్యులు బాలరాజుకే దక్కుతుంది అని జనసేన ప్రధాన కార్యదర్శి గడ్డమడుగుల రవి అన్నారు.అతి తక్కువ నెలల్లో రాష్ట్రం మొత్తం పోలవరం నియోజక వర్గం వైపు చూసేలా చేశాడు.వరదల సమయంలో హెలికాప్టర్ ద్వారా అటు తెలంగాణ,ఇటు ఆంధ్ర ప్రజలను కాపాడాడు. యువకుడు, ఉత్సాహవంతుడు అతనిని ప్రోత్సహిస్తే పోలవరం నియోజక వర్గానికి ఇంక ఎంతో అభివృద్ధి చేస్తాడు.మనమంతా ఎంఎల్ఏ చిర్రి బాలరాజు కి సహకరించి అభివృద్ధి చేసుకుందాం.రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ 7 నుండి,10 రోజుల వ్యవధిలోనే బాధితులకు ఇప్పించిన ఘనత మన ఎంఎల్ఏ చిర్రి బాలరాజు దక్కుతుందని ఆయన అన్నారు.

# గిరిజన మహిళపై దాడి చేసిన అధికారులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

ఆదివాసి గిరిజన సంఘం, సిపిఎం పార్టీ డిమాండ్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



గిరిజన మహిళ మడకపాటి అనూష పై దౌర్జన్యం చేసి, దాడి చేసిన అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం, సిపిఎం పార్టీడిమాండ్ చేశాయి.ఈ మేరకు ఆదివాసి గిరిజన సంఘం,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా బుట్టాయిగూడెం బస్టాండ్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తూ, గిరిజన మహిళపై దౌర్జన్యం చేసి, దాడి చేసిన అధికారులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, గిరిజన చట్టాల్ని, గిరిజనులను రక్షించాల్సిన అధికారులే గిరిజనులపై దాడి చేస్తున్నారని నినాదాలు చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు సిపిఎం మండల కార్యదర్శి టి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ ధర్నానుదేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ బుట్టాయిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబరు550/4.550/5.550/6 లో 2-50 సెంట్లు భూమిలో ప్రభుత్వ పుంత పోరంబోకు భూమిలో రెండు నెలల నుంచి గిరిజనులు ఇళ్ల స్థలాలకోసం పోరాటం చేస్తున్నారని. ఈనెల 10వ తేదీ శుక్రవారం సాయంత్రం మండల అధికారులు పోరాటం ద్వారా వచ్చిన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మాణం చేస్తుంటే ఆమెపై దౌర్జన్యం చేయటమే, కాకుండా మహిళను చూడకుండా గెంటి వేస్తూ, దుర్భసలాడుతూ మహిళను కించపరిచే విధంగా మాట్లాడటం జరిగింద న్నారు. మహిళలకి రక్షణ కల్పించాల్సిన అధికారులే ఈ రకంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. భూమిని ఆక్రమించి ఉంటే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాల్సింది పోయి మహిళపై దౌర్జన్యం చేసి, చేయి పట్టుకొని లాగేసి, కులం పేరుతో ద్వేషించడం సరైనది కాదన్నారు. మహిళా పరి దౌర్జన్యం చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, వారిపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సర్వే నెంబరు 550/4.5.6. (ప్రభుత్వ పుంత పోరంబోకు) అని రికార్డులో నమోదయి ఉంటే కాదని, వాదం చేస్తున్న రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అవునో కాదో తేల్చాలని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మరియు గిరిజన సంఘం నాయకులు నాగేశ్వరావు. శేఖర్. పోడియం గంగరాజు. కారం ముత్యాలరావు. నాగమణి. చంద్రు బుల్లమ్మ. కొమరం సత్యనారాయణ. సోమరాజు, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కి ఘన స్వాగతం

ప్రజాభూమి, ఏలూరు





ఏలూరుజిల్లా /పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు శనివారం చైర్‌పర్సన్ రాజీవ్ ప్రతాప్ రూడీ నేతృత్వంలో ప్రాజెక్ట్ సైట్ కి చేరుకున్న కేంద్ర జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (2024-25) చైర్మన్, సభ్యులకు రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ వెంకట ప్రతాప్ శివకిశోర్, జె. పి. ధాత్రిరెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ రాజీవ్ ప్రతాప్ రూడీ తో పాటు కమిటీ సభ్యులు రాజ్యసభ సభ్యులు ఖిరు మహెూ, శ్రీమతి ధర్మశీల గుప్తా, లోక్ సభ సభ్యులు రీ షేర్ సింగ్ ఘుబాయా, రోద్మల్ నగర్, జోయంత బసుమతరీ, నారాయణ్ దాస్ అహిర్వార్, శ్రీమతి సంజ్ఞ జాతవ్, సాగర్ ఈశ్వర్ ఖండ్రే, విశాల్ (దాదా) ప్రకాష్బాపు పాటిల్, మోహితే-పాటిల్ ధైర్యశీల్ రాజ్‌సిన్హ్ లను రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ కు జీవనదిగా ఉందని, గతంలో తమ ప్రభుత్వ హయాంలో 72 శాతం పనులు పూర్తి అయ్యాయని మంత్రి రామానాయుడు కమిటీ కి వివరించారు. భారత ప్రధాని నరేంద్రమోది , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం నదుల అనుసంధానమని కమిటీ మంత్రి వివరించారు.

ఆర్ అండ్ ఆర్ కమీషనర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు నరసింహ మూర్తి, బి. రాంబాబు లు , పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ మెంబెర్ సెక్రటరీ ఎం. రఘురాం, ఏ పి జెన్కో ఎండి కె.వి. ఎన్ . చంద్రశేఖర్, కేంద్ర జలసంఘం మెంబెర్ గోపాల్ సింగ్, మెగా ఇంజనీరింగ్ కంపెనీ ఎండి సిహెచ్.వి. సుబ్బయ్య, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఎం. వెంకటేశ్వర రావు, ఆర్డీఓ ఎం.వి. రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు..

### వడ్డే ఓబన్న కు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రజాభూమి, ఏలూరు సిటీ



స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలు ఏలూరు జిల్లా కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో శనివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి ,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ చరిత్రలో వడ్డే ఓబన్న జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వీరి సేవలను గుర్తించి రాష్ట్రప్రభుత్వం తొలిసారిగా అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించుకోవడం శుభపరిణామం అని అన్నారు. వడ్డే ఓబన్న త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆనాడు వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. 1857 లో జరిగిన స్వాతంత్ర ఉద్యమానికి ముందు భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డే ఓబన్న కీలకపాత్రవహించారని పేర్కొన్నారు. పేద రైతుల హక్కులను కాపాడడానికి, ముఖ్యంగా రైతులపై అధికపన్నులు విధించడం పట్ల బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన యోధుడన్నారు. వడ్డే ఓబన్న ప్రజల కోసం రైతుల కోసం బ్రిటిష్ పాలన కు వ్యతిరేకంగా చేసిన త్యాగం ,దేశభక్తి, ధైర్యం ప్రజల హృదయాలలో నిలిచిపోయిందని ఆయన జాతికి చేసిన సేవలు మరువరానివని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి,బి.సి. కార్పొరేషన్ ఈడీ ఎన్. పుష్పలత,డీ ఈఓ వెంకటలక్ష్మమ్మ, పశు సంవర్ధ శాఖ జాయింట్ డైరెక్టర్ గోవిందరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాంచారయ్య, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సొంతూళ్ళకు వెళుతున్నారా వెళ్ళే ముందు ఈ జాగ్రత్తలు తీసుకోండి రూరల్ ఎస్సై

ప్రజా భూమి తుని



కాకినాడ జిల్లా తుని రూరల్ ఎస్సై మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోగల యావన్మంది ప్రజలకు పోలీస్ వారి హెచ్చరిక సంక్రాంతి కనుమ మరియు ముక్కనుమ ప్రధాన పండుగలు సందర్భంగా మీ ఇంటిని విడిచి తాళం వేసుకుని వెళ్ళు సందర్భంలో మీ ఇంటిలో ఎటువంటి విలువైన వెండి బంగారం వంటి వస్తువులు ఉంచరాదు తప్పనిసరిగా మీ ఇంటికి కాపలాగా ఎవరినైనా నియమించుకోవలెను అటువంటి అవకాశం లేని సందర్భంలో పోలీసువారి ఎల్ హెచ్ ఎం ఎస్ సౌకర్యం ను వినియోగించుకుని దొంగతనాలు నివారించడానికి పోలీస్ వారికి సహకరించవలసిందిగా కోరుచున్నాము మరియు పండగను దృష్టిలో ఉంచుకుని సాంప్రదాయ క్రీడలకు మాత్రమే ప్రోత్సహించాలి ఎటువంటి జూధాలు కోడిపందాలు గుండాట పేకాట లాంటివి ఆడకూడదని తెలిపారు

## తాటాకుల పాలెంలో పోలీసుల ఆధ్వర్యంలో ముగ్గులుపోటీలు

### విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన యనమల రాజేష్

ప్రజా భూమి తుని



పోలీసు బాస్ లు సంక్రాంతి సంబరాలు అట్టహాసంగానే నిర్వహిస్తున్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాలకు అనుగుణంగా తుని రూరల్ సీఐ చెన్నకేశవ రావు సర్కిల్ పరిధిలో సంక్రాతి సంబరాలు నిర్వహిస్తున్న తీరు ప్రసంశలు అందుకుం టున్నాయి. యువకులకు వాలీబాల్ పోటీలు మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఇందులో భాగంగా తొండంగి మండలం తాటాకుల పాలెం లో నిర్వహించిన ముగ్గుల పోటీల బహుమతుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది.ముఖ్యఅతిధిగా విచ్చేసిన సీనియర్ నేత యనమల రాజేష్ రూరల్ సీఐ తో కలిసి బహుమతులు ప్రధానం చేసారు.ఈకార్యక్రమంలో ఎస్సై జగన్మోహన్,మండల టిడిపి అధ్యక్షుడు చొక్కా అప్పారావు, కోడా వెంకటరమణ యాదాల రాజబాబు, తదితరులు పాల్గొన్నారు

## పిఠాపురంలో హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర మహాసభ నూతన జాతీయ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ప్రస్తుత సవాళ్లు ఎదురవుతున్న పరిస్థితుల్లో హైందవ ఉపాధ్యాయులని జాగృతి చేయడం కోసం హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర మహాసభ పిఠాపురంలో అగ్రహారం నందుఅనఘా దత్తక్షేత్ర ఆడిటోరియంలో హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర మహాసభ ఘనంగా నిర్వహించారు.ఈ సభలో రాష్ట్ర జాతీయ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా సంఘ సభ్యులు ఎన్నిక జరిగింది. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ఉపాధ్యాయులతో హిందూ రాష్ట్రం మహాసభ ముక్తల్ ముఖ్యంగా ఘణాపాటి వజ్రాల చంద్రశేఖర్ చేతులూరి వీరయ్య మహేష్ పెండ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. హిందూ ఉపాధ్యాయ సమితి నూతన జాతీయ రాష్ట్ర కార్యవర్గంని ఎన్నుకోవడం జరిగింది.జాతీయ పంచమ మహాసభ హైందవ ఉపాధ్యాయులందరూ కూడా రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చి సభని జయప్రదం చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకారి దర్శి,ఆహ్వాన కమిటీ మెంబర్ హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేరా రాజబాబు,కోనసీమ జిల్లా అధ్యక్షులు అంజిబాబు, మాస్టారు రాజమండ్రి కార్యదర్శి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## గణిత చదరం తో "స్వామి వివేకానంద" 162 వ జయంతి శుభాకాంక్షలు తెలిపిన సాయి వంశీ

ప్రజా భూమి గండేపల్లి.

| | | | |
|---|---|---|---|
| 52 | 31 | 42 | 37 |
| 41 | 38 | 51 | 32 |
| 35 | 40 | 33 | 54 |
| 34 | 53 | 36 | 39 |



స్వామి వివేకానంద 162వ జయంతి (ది.12-1-2025) యువజన దినోత్సవం సందర్భంగా సామర్లకోట పట్టణానికి చెందిన భారత్ బాల భూషణ్ అవార్డు గ్రహీత గణితావధాని తోటకూర సాయి వంశీ ఎటు కూడిన 162 వచ్చే విధంగా గణిత చదరం రూపొందించి తన భక్తిని చాటుకున్నారు.నేటి యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి అని ఆయన బోధనలు సర్వమానవాళికి మార్గదర్శనం అని గణిత చదరం రూపొందించి తన అభిమానాన్ని చాటుకున్నారు.నేటి యువత స్వామి వివేకానంద జీవిత చరిత్రను వారి ఆధ్యాత్మిక గ్రంథాలను చదవాలి అని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు జాతీయ నాయకులు,ఆధ్యాత్మికవేత్తలు గురించి యువత తెలుసుకోవాలని వారి మార్గాన్ని అనుసరించాలి అని కోరారు. వినూత్నంగా గణిత చదరం తో వివేకానంద జయంతి కి శుభాకాంక్షలు తెలియజేసిన సాయి వంశీ ని గణితావధాని టి. సాయి రామకృష్ణ, పెదబ్రహ్మదేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి గౌరవ అధ్యక్షులు వింజమూరి సుబ్రహ్మణ్యశర్మ, కార్యదర్శి విశ్వనాథ్ సమితి సభ్యులు అభినందించారు.

## ఘనంగా ప్రగతి కళాశాల లో సంక్రాంతి సంబరాలు





ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. అంతేకాక ప్రగతి కల్చరల్ మరియు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డా పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులందరూ క్రమశిక్షణ, ప్రతిభ, అకుంఠిత దీక్షతో బాటు సేవా తత్పరత కలిగి ఉండాలని తెలియజేసారు.సంక్రాంతి సంబరాలలో భాగంగా మన సాంప్రదాయలను గుర్తు చేస్తూ విద్యార్థినీ, విద్యార్థులందరకూ రంగోలీ మరియు గాలిపటాలను ఎగురవేసే పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతలు అందజేసారు. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రదారణతో భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచారు. అంతేకాక కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు సంక్రాంతి విలువలను తెలిపేవిధంగా భోగి మంటలు, హరిదాసు నృత్యాలు మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థినీ విద్యార్థులకు త్రోబాల్, వాలీబాల్, క్రికెట్, జావెలిన్ త్రో షాట్పుట్,రన్నింగ్ వంటి వివిధ గేమ్స్ నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేసారు.కళాశాల ప్రిన్సిపాల్ జి నరేష్, డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం.వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ సతీష్,వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఠాపురం మమత స్కూల్లో సంక్రాంతి సంబరాలు

### చిన్నారి ఆటపాటలలో పాల్గొన్న కరస్పాండెంట్ కట్టా నాగేశ్వరావు






ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం


కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆపోజిట్ చిట్టోడి తోటలోమమత స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి ఈ కార్యక్రమంలో మమతా స్కూల్ కరస్పాండెంట్ కట్టా నాగేశ్వర రావు మాట్లాడుతూ సంక్రాంతి వచ్చిందంటే సంబరాలే ఈ సంబరాలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆటపాటలతో ఎడ్ల బంధువులు కోడిపందాలు భోగి మంటలు తో అలరించిన స్కూలు పిల్లలకు భోగి పళ్లు వేసి భోగి మంట వెలిగించారు. సంక్రాంతి యొక్క ప్రాముఖ్యత ను పిల్లలకు తెలియపరచి సంస్కృతి సంప్రదాయాలు పాటించాలి అని విద్యార్థులకు తెలియచేసారు. పిల్లలు సంప్రదాయ దుస్తులు ధరించి హరిదాసు గోధా దేవి అలంకరణలో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

## గంజాయి, మాదక ద్రవ్యాలపై "పవన్ ఆరా"

### "-పిఠాపురంలో ఈవ్ టీజింగ్ పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోండి "

### "పిఠాపురం పోలీస్ స్టేషన్లో లాయర్ తో సెటిల్మెంట్లు చేస్తే కఠిన చర్యలు పవన్ కళ్యాణ్"

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో అనుమానాస్పదంగా జోరుగా సాగుతున్న గంజాయి మాదక ద్రవ్యాల వ్యవహారం పై పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరా తీసి ఆగ్రహం వ్యక్తం చేశారు.అగ్రహారం, మంగయ్యమ్మరావు పేట, ఇందిరా నగర్,రథాలపేట మాదకద్రవ్యాలు సప్లై అవుతున్నాయని డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోపించారు.స్కూల్, కాలేజీ హాస్టల్ లో పిల్లలను టార్గెట్ చేస్తూ పిఠాపురంలో గంజాయి మదకద్రవ్యాలు సప్లై జరుగుతుందని వాట్ల వల్లే స్కూల్ కాలేజీ పిల్లలు మత్తు మందుకు బానిసలు అవుతున్నారని, వాళ్ళ చేసే చేష్టలకు ప్రవర్తించే తీరులను చూస్తే అది నిజమే అనిపిస్తుందిఅభిప్రాయపడ్డారు.ఈ మధ్యకాలంలో పిఠాపురం బీసీ హాస్టల్లో ఇదే సంఘటన జరిగిందని గుర్తు చేశారు.హాస్టల్ పిల్లలు డబ్బులు ఇవ్వట్లేదని చెప్పి ఇద్దరు దుండగులు పిల్లలను కిరాతకంగా కొట్టడం జరిగిందని, అదే కోణంలో వెలుగు చూస్తే పిల్లలకు మాదక ద్రవ్య ద్రవ్యాలు సప్లై విషయంలో వాళ్లకి పిల్లలకు సప్లై చేస్తూ తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులు ఇవ్వాలని ఒక డిమాండ్ తో వాళ్లకి సప్లై చేయడం జరుగుతుందని,అదే విషయంలో తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చిన డబ్బులు మాదకద్రవ్యాలు సప్లై చేస్తున్న వ్యక్తులకు ఇవ్వలేదని హాస్టల్ గోడలు దూకి పిల్లలపై దురుసుగా ప్రవర్తించారు.ఇదే విషయంపై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ వాచ్ మెన్ ఇవ్వడంతో కస్టడీలోకి తీసుకున్న పోలీసులు విచారణ చేసి పోలీసులు. హాస్టల్ పిల్లల కొట్టినందుకు తన్నినందుకు తిట్టినందుకు అతి కిరాతకంగా బూతులు పురాణంతో తిట్టినందుకు. పోలీసులు వాళ్లని కస్టడీలోకి తీసుకొని ఎఫ్ఐఆర్ వేసి జైలుకి పంపించడం కూడా జరిగిందని తెలిపారు.పిఠాపురంలో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాజీవ్ గాంధీ మున్సిపల్ హై స్కూల్ లో నిండు సభలో పిఠాపురంలో స్కూల్,కాలేజీల్లో చదువుతున్న పసిపిల్లలకు మాదకద్రవ్యాలు,గంజాయి సప్లై చేస్తున్నారని అది నా పిఠాపురం నియోజకవర్గం లో జరిగితే సహించేది లేదని తెగేసి చెప్పారు.మాదకద్రవ్యాలు పిఠాపురంలో కొనసాగుతున్నయని తెలిస్తే ఎవరపైనైనా కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ పిఠాపురం పోలీసులకు హెచ్చరికలు జారీ చేశారు .

## నీ పయనం ఎక్కడికో నీకు తెలియాలి.ఆదిత్య కలర్స్ లో విద్యార్థులతో -ఎం.పి.తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్

ప్రజా భూమి గండేపల్లి.

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో నిర్వహిస్తున్న యూత్ ఫెస్ట్ కలర్స్ కు కాకినాడ ఎం పి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఇటువంటి కలర్స్ ఫెస్ట్ లు విద్యార్థులలో మరింత జోష్ ను కాంపిటీటివ్ స్పిరిట్ ను పెంచుతాయి అని ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి భారీ స్థాయిలో కలర్స్ నిర్వహిస్తున్న ఆదిత్య యాజమాన్యానికి హృదయ పూర్వక అభినందనలు అని అన్నారు. విద్యార్థులు వారి గోల్ ను చేరుకోవడానికి కృషి చేయాలని .మీ పయనం ఎక్కడికో మీరే నిర్ణయించుకోండి మంచి మార్గం ఏర్పరచుకోవాలని అన్నారు.అలాగే 9 సంవత్సరాల తర్వాత ఏర్పాటు చేసిన ఈ కలర్స్ ద్వారా విద్యార్థులకు ఒకరోజు కలర్ ఫుల్ డ్రెస్ వేసుకునేలా వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు రాష్ డ్రైవింగ్ వద్దు మీకోసం మీ ఇంటి వద్ద మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారు కాబట్టి నిదానమే ప్రధానం గా సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని కోరారు.






ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. నల్లమిల్లి శేషారెడ్డి ఈ సందర్భంగా డా. ఎన్. శేషా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఈ కలర్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కసింకృషి=ఋషి అనే నానుడికి నిదర్శనం ఉదయ శ్రీనివాస్ అని అందుకే ముఖ్య అతిథిగా పిలవడం జరిగిందని తెలిపారు. టీ టైమ్ ఉదయ శ్రీనివాస్ గా పేరుగాంచిన ఉదయ్ తన సంస్థ ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలను అందించారు ఆయన మార్గదర్శిగా తీసుకుని మీరందరూ పారిశ్రామికవేత్తలు ఎదగాలని ఆకాంక్షించారు. , డా ఎన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ 2016 లో ప్రారంభించిన టీ టైమ్ అనతి కాలంలోనే 4000 కు పైగా బ్రాంచ్ లను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. కలర్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యార్థుల అభీష్టం మేరకు డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ కావాలని కోరారు.. సినీ పరిశ్రమలో తమ జీవిత ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న ఆదిత్య పూర్వ విద్యార్థి పాటల రచయిత కిరణ్, సంగీత దర్శకుడు సంతోష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఉదయ శ్రీనివాస్ ని, పూర్వ విద్యార్థులను ఆదిత్య యాజ మాన్యం ఘనంగా సన్మానించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు ఎంతో ఆకట్టుకు న్నాయి.పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు కేరింతలతో ఆదిత్య ప్రాంగణం అదిరిపడింది.

## వడ్డె ఓబన్నలోని అసమాన పోరాట పటిమ, ధైర్య సాహసాలు నేటి తరానికి ఆదర్శం..

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో వడ్డె ఓబన్న కీలకపాత్ర పోషించారని, పేద రైతులు, గ్రామస్తులు హక్కులను కాపాడటంలో ఓబన్న అసమానమైన పోరాటం చేశారని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తో పాటు బిసి సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం ప్రారంభానికి ముందు 1857లో భారతదేశంలోని బ్రిటిష్



పాలన వ్యతిరేకంగా జరిగిన ప్రతి ఘటనలో వడ్డే ఓబన్న ముఖ్యపాత్ర పోషించారన్నారు. స్వతంత్ర సంగ్రామంలో ఒక అధ్యాయంగా నిలిచి, వడ్డే ఓబన్న లోని ప్రజాస్వామ్య విలువలు, ధైర్య సాహసలను ప్రజలకు తెలియచేయాలనే లక్ష్యంతో ఆయన జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహిచాలని నిర్ణయించడం శుభ పరిణామం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. 1807 సంవత్సరం, జనవరి 11న నంద్యాల జిల్లా,సంజమల మండలంలో నొస్సం గ్రామంలో జన్మించిన వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకుల నుంచి పేద రైతులు, గ్రామస్తులు హక్కులను కాపాడటంలో అసమానమైన పోరాటం చేశారన్నారు. బ్రిటీష్ వారిపై వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటంలో వడ్డే, బోయ, యానాది, చెంచు వంటి ఇతర సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులను భాగస్వామ్యం చేసుకుని ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చారన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎం.లల్లి, కాకినాడ డివిజన్ సహాయ బీసీ సంక్షేమ అధికారి తేజోమూర్తుల వీరభద్ర ప్రసాద్, కార్యాలయ పర్యవేక్షకులు గోవాల సతీష్ కుమార్, సిబ్బంది కారపు సూర్య శివ ప్రసాద్, ఈశ్వరి, మధు, యేసురత్నం, హెచ్చబ్లూఓలు బహదూర్, వై. కల్పన, పి. జయసుందరి పాల్గొన్నారు.

## గొల్లప్రోలు నందు యువకులకు జిపిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నందు మున్సిపల్ హైస్కూల్ పక్కన గొల్లప్రోలు కూటమి నాయకుల ఆధ్వర్యంలో యువకులకు జిపిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులకు ఎంతో ఆదర్శవంతంగా ఈ ఆటలను గొల్లప్రోలు పట్టణ నాయకులకు మాధురి విద్యాసంస్థల కదారి తమ్మయ నాయుడుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇతరత్రా నాయకులకు అభినందనలు తెలియజేసి,యువకులు మానసిక ఒత్తిడి తగ్గాలంటే శారీరక వ్యాయామం కావాలని ఇటువంటి ఆటల ద్వారా శరీర దారుఢ్యం మరియు మానసిక ఉల్లాసం ఉంటుందని అన్నారు. మాధురి విద్యాసంస్థల ఫౌండర్ కదారి తమ్మయ నాయుడు మాట్లాడుతూ ఈ ఆటలలో ప్రతి ఒక్కరూ విజేతలేని గెలుపు ఓటములు సహజమని దేనినైనా సున్నితంగా తీసుకొని కొనసాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోదావరి ఈస్టన్ డేల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, మాధురి విద్యా సంస్థల చైర్మన్ కదారి తమ్మయ నాయుడు,రాజా, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ క్రీడలు కనుమరుగుతున్న నేటి కాలంలో ఎడ్ల పందాలు నిర్వహించడం సంతోషకరం

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామంలో గౌరీ శంకరుల ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఎడ్లబండి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంప్రదాయ క్రీడలు కనుమరుగవుతున్న నేటి ఆధునిక కాలంలో ఎడ్ల పందాలు నిర్వహించడం సంతోషకరం అన్నారు. ఇటువంటి సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించి, నిర్వహిస్తున్న కమిటీ ని ఆమె మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి శ్రేణులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతగా ముగిసిన ఆదిత్య కలర్స్ 2025 యువజనోత్సవాలు.




ప్రజా భూమి గండేపల్లి.




కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో నిర్వహిస్తున్న యువజనోత్సవాలు మూడవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సాగిలి, జిల్లా ఎస్.పి.విక్రాంత్ పాటిల్, ఛాన్సలర్ డా. ఎన్. శేషారెడ్డి, విశిష్ట అతిథిగా సినీ నటుడు కిరణ్ అబ్బవరం పాల్గొననున్నారుకార్యక్రమాలు మరింత జోష్ గా కొనసాగుతున్నాయి. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలతో విద్యార్థులు ఉర్రూతలు ఊగించాయి. విదేశీ విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఫ్యాషన్ షో లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో ఎంతో చూడముచ్చటగా ఉన్నారు.. లేజర్ షో అద్భుతంగా సాగి ఎంతో ఆకట్టుకుంది.. ఈ కలర్స్ యూత్ ఫెస్ట్ తో ఆదిత్య ప్రాంగణంలో సంక్రాంతి పండుగ ముందే వచ్చింది. మొత్తంగా కలర్స్ ఆద్యంతం ఎంతో జోరుగా హుషారు ఉర్రుతలుగుస్తున్నాయి వివిధ విభాగాల ఆటల పోటీల లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య ప్రో. ఛాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రిన్సిపాల్స్ కు డీన్ లకు విభాగాధిపతులు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందికి ఫిజికల్ డైరెక్టర్స్, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పోలీస్ సిబ్బందికి మీడియా ప్రతినిధులకు అందరికీ అభినందనలు కృతజ్ఞతలు తెలియజేసారు. చివరి రోజు కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి: పర్వత, జ్యోతుల.

ప్రజాభూమి శంఖవరం :

నేటి సమాజంలో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక, సేవాభావం అవసరమని, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్, సాయి ప్రియ సేవాసమితి చైర్మన్ జ్యోతుల శ్రీనివాసు పిలుపునిచ్చారు. శంఖవరం గ్రామంలో గల హరేరామ భజన బృందం గత కొన్ని సంవత్సరాలుగా ధనుర్మాసంలో గ్రామంలో నగర సంకీర్తనలు నిర్వహిస్తున్నారు. శనివారం సాయి ప్రియ సేవాసమితి చైర్మన్ జ్యోతుల శ్రీనివాసు శ్రీమతి గంగాభవాని దంపతులు భజన బృందాన్ని సన్మానించి జ్ఞాపికలను పంపిణీ చేశారు. సిబ్బంది వీధి రామాలయం వద్ద నిర్వహించిన ఈ



కార్యక్రమానికి పర్వత సురేష్ హాజరై మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ధనుర్మాసంలో తెల్లవారుజాము నుంచి నెల రోజులపాటు గ్రామంలో నగర సంకీర్తనలు వినిపించడం అభినందనీయమని, ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగాలని, సమాజానికి జ్యోతుల శ్రీనివాసు గంగాభవాని దంపతులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచారం – హిందూ ధర్మ రక్షణ ప్రతి హిందువు కర్తవ్యం అని, హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి రాగద్వేషాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మేకల కృష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మం ఎంతో గొప్పదని, దాని విశిష్టత మన పిల్లలకు, యువతరానికి తెలియజేయాలని, హిందువే విశ్వం అనేది వేద కాలం నుంచి ఉన్నదని అన్నారు. ప్రజా సేవకులు జ్యోతుల శ్రీనివాసు గంగాభవాని దంపతులను పర్వత సురేష్, మేకల కృష్ణ సన్మానించారు. అనంతరం నగర సంకీర్తన భజన బృందానికి జ్యోతుల శ్రీనివాసు ఆధ్వర్యంలో చీరలు, డైరీలు, బెడ్ షీట్లు, టవల్స్ పంపిణీ చేసి అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

## పాడి, వ్యవసాయ రంగాలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం....!

### గొల్లపాలెంలో గోకులం షెడ్లను ప్రారంభించిన మంత్రి సుభాష్ తండ్రి సత్యం.



ప్రజాభూమి,కాజులూరు.

రాష్ట్రంలో పాడి, వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, పశు పోషకులకు చేయూత నిచ్చి పాడి పరిశ్రమను మరింత ప్రోత్సహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రాయితీపై మినీ గోకులాలను (పశువుల షెడ్లను) నిర్మించడం జరుగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం అన్నారు. ఈమేరకు శనివారం కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన మినీ గోకులాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయానికి అనుబంధంగా, రైతులు పశుపోషణపై ఆధారపడి జీవిస్తారని అటువంటి వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా 90% రాయితీ పై మినీ గోకులాలను నిర్మించడం జరుగుతోందన్నారు. ఈ పథకం ద్వారా 2 పశువులకు రూ.1,15,000 రూపాయలు, 4 పశువులకు రూ.1,85,000 రూపాయలు, 6 పశువులకు రూ. 2,30,000 రూపాయల అంచనాతో 90 శాతం రాయితీ ప్రభుత్వమే అందిస్తుండగా కేవలం 10 శాతం మాత్రమే రైతులు భరించేలా పశువుల షెడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. రామచంద్రాపురం నియోజకవర్గంలో రూ.3.63 కోట్లు రూపాయల ఉపాధి హామీ నిధులతో 182 పశువుల షెడ్లు మంజూరయ్యాయని సత్యం ఈసందర్భంగా తెలిపారు, వీటిలో ఇప్పటికే 44 పశువుల షెడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కలక్టరేట్ లో వడ్డే ఓబన్న జన్మదిన వేడుకలు

### - డి ఆర్వో టి సీతారామ మూర్తి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ లో అధికారికంగా వడ్డే ఓబన్న జన్మదిన వేడుకలను జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి తెలియ చేశారు.స్థానిక కలెక్టరేట్ లో శనివారం ఉదయం వడ్డే ఓబన్నా జన్మదిన వేడుకలకు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డి ఆర్వో టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, బ్రిటిష్ కాలంలో గ్రామీణుల శ్రమ, నిరంకుశ వైఖరీ, అధికంగా పన్నుల వసూళ్ల చెయ్యడం పై వారి పక్షాన నిలబడి ఎదురొడ్డి నిలిచిన సంచార జాతుల కుటుంబానికి చెందిన వ్యక్తీ వడ్డే ఓబన్నా అన్నారు. దేశ స్వతంత్ర ము కొరకు పోరాటం చేసిన యోధుడు అయినా వడ్డెర ఓబన్న గారి 217 వ పుట్టినరోజును బిసి సంక్షేమ శాఖ ఆధ్వరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి బి శశాంక పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి బి. శశాంక, గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటులో ఆలయన్స్ సేవలు....!

### డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.



ప్రజాభూమి, రామచంద్రపురం.

పేదలకు అందుబాటులో ఎల్లప్పుడూ అలయన్స్ సేవలు ముందుంటాయని అలయన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .అలయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీ పద్మారామ్ అధ్యక్షులు పెంకె శివకుమార్ అధ్యక్షతన నడకుదురు సిద్ధార్థ నగర్ లో పేదలకు దుప్పట్లు , పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అల్లె వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి పద్మా రామ్ క్లబ్ ను అభినందించారు. క్యాబినెట్ కార్యదర్శి కిరణ్ కుమార్ రీజన్ చైర్మన్ సుభద్ర ఆశ వర్కర్లు అమూల్య మరియా నాగరత్నం ,హ్రితిక్ శ్రీ అభి పాల్గొన్నారు.

## నేడు శీల గ్రామంలో రంగవల్లి పోటీలు

### పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు.
### జనసేన మండల యువత అధ్యక్షులు కూనపురెడ్డి.



ప్రజాభూమి, కాజులూరు.

కాజులూరు మండలం శీల గ్రామంలో ఆదివారం నిర్వహించనున్న రంగవల్లి పోటీలకు ఎన్డీఏ కూటమికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నట్లు కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడుతూ గ్రామంలో గత 26 సంవత్సరాలుగా గాంధీ జయంతి వేడుకలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని అదే స్ఫూర్తితో గత మూడు సంవత్సరాల నుండి రంగవల్లి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం జరుగనున్న రంగవల్లి పోటీలకు అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసిసంశెట్టి సుభాష్ , ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ గంటా స్వరూప దేవి, రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, తదితరులు పాల్గొననున్నట్లు శివకృష్ణ తెలిపారు. ఇక్కడ రంగవల్లి పోటీల్లో పాల్గొన్న మహిళామణులు ప్రతి ఒక్కరికి బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు .అలాగే జనసేన పార్టీ తరపున ప్రతీ ఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి సంబరాల్లో బాగంగాశీల గ్రామంలో పల్లపువీధిలో ఈ ముగ్గుల పోటీలు జరుగుననిఆసక్తి గల మహిళలు ప్రతీ ఒక్కరు మధ్యాహ్నం 2.గంటలకుఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన వచ్చు అన్నారు. ఈ పోటీల్లో తమ ప్రతిభను కనబరిచి విజేతలైన మహిళలకుమొదటి బహుమతిగా వాషింగ్ మెషిన్,రెండవ బహుమతిగా వెట్ గ్రైండర్,మూడవ బహుమతిగా ఎలక్ట్రానిక్ కుక్కర్, అలాగే నలుగురికి ప్రత్యేక బహుమతులుతో పాటు రంగవల్లి పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి అందజేయనుట్లు శివకృష్ణ సందర్భంగా తెలిపారు. అలాగే పోటీల్లో పాల్గొన్న మహిళలకుముగ్గు, 5 కలర్స్ ఉచితంగా అందజేస్తామని ఆయన తెలిపారు.

## తాలిబన్ తరహా పాలన సాగిస్తున్న తండ్రీ కొడుకులు

**పేపర్ మిల్లు కార్మిక నేతను బెదిరించి, మాట మారుస్తారా**
**ఎవరెవర్ని బెదిరించారో ఆ ఆడియోలన్నీ సేకరిస్తాం**
**రాజకీయ బిక్ష పెట్టిన గురువు గోరంట్లనే దెబ్బకొట్టారు కదా !**
**-ఎవరి హయాంలో అభివృద్ధి ఎంతో చర్చకు సిద్ధమా....**
**మాజీ ఎంపీ భరత్**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఎమ్మెల్యే, ఆయన తండ్రి రాజమండ్రిలో తాలిబన్ తరహా పాలన చేస్తున్నారని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. పేపర్ మిల్లు కార్మిక సంఘాల నాయకుడిని దారుణంగా బెదిరించడం ఇందుకు నిదర్శనమన్నారు. ఫోన్ లో బెదిరించి ఇప్పుడు అది ఫేక్ అంటూ మాట మారుస్తున్నారని ఆయన విమర్శించారు. రాజమండ్రిలో రౌడీయిజాన్ని ఒక కల్చర్ గా తెచ్చారని ఆయన విమర్శించారు. స్థానిక మార్గాని ఎస్టేట్ లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ కార్మిక నాయకుడిని బెదిరించిన వయ్యవహారంలో రాజమండ్రి ఎమ్మెల్యే తండ్రి అప్పారావు పాలిగ్రాఫ్ టెస్ట్ కి సిద్ధమా అని ప్రశ్నించారు. అసలు ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా, ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అనే అనుమానం కలుగుతోందన్నారు. కార్మిక నాయకుడు ప్రవీణ్ చౌదరి తాత ఎమ్మెల్యేగా చేసారని, అలంటి వ్యక్తిని మీ ఇల్లెక్కడో తెలుసు అని బెదిరిస్తారా అని భరత్ నిలదీశారు.

ప్రవీణ్ చౌదరి ధైర్యవంతుడు కాబట్టి ఆడియో బయట పెట్టాడని, ఇంకా బయట పెట్టలేని వాళ్ళు చాలామంది ఉన్నారని భరత్ అన్నారు. బెదిరింపు ఆడియోలన్నీ సేకరిస్తామని, అంత సామాన్యంగా వదిలే ప్రసక్తి లేదని ఆయన స్పష్టంచేసారు. సేకరించిన ఆడియోలు, వీడియోలు ప్రజల ముందు పెడతామని, ప్రజలే నిర్ణయిస్తారని ఆయన అన్నారు. పేపర్ మిల్లు కార్మికుల వేతనాలు 10000 రూపాయలు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని ఆదిరెడ్డి వర్గం గతంలో హామీ ఇచ్చిందని, ఇప్పుడా హామీ పట్టించుకోవటం లేదని ఆయన విమర్శించారు. 'నేను చేసిన తప్పేంటి? నేను ఏంచేసానో ప్రజల ముందు పెట్టాను. ఆదిరెడ్డి కుటుంబం అని చెప్పుకుంటున్నారు కదా ఎమ్మెల్సీగా, మేయర్ గా , ఇద్దరు ఎమ్మెల్యుగా మొత్తం నాలుగు పర్యాయాలు చేశారు కదా, ఇప్పుడు నెగ్గిన విషయాన్ని పక్కన పెడితే గతంలో మూడు పర్యాయాలలో చేసిన మీరు ఎంత అభివృద్ధి చేసారు నా హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందనే దానిపై చర్చకు సిద్ధమా అని భరత్ సవాల్ చేసారు. నా హయాంలో ఎన్నో రోడ్లు వేయించి, సుందరీకరణ చేయించానని, అయితే ఇందులో డబ్బులు తినేశానని ఎవరెవరిచేతో మాట్లాడి స్తున్నారని, అయితే నేను ఎంపీ కాకముందు ఎన్ని ఆస్తులున్నాయి, ఎంపీ అయ్యాక ఎన్ని ఆస్తులు అమ్ముకున్నామో మొత్తం అఫిడవిట్లు బహిరంగంగా చూపిస్తా అని ఆయన ప్రకటించారు. ఎంపీగా ఉన్నప్పుడు ఒక్క ఆస్థి అయినా కొన్నానా అని ఆయన ప్రశ్నించారు. పైగా ఆస్తులు అమ్ముకున్నానన్నారు. ఏవి అప్పారావు రోడ్డులో మార్కెట్ విలువ వంద కోట్లు ఉండే ఆస్తిని గతంలో తాము అమ్ముకున్నామని ఆయన ఉదహరిం చారు. నా పేరున కానీ, నా కుటుంబ సభ్యుల పేరున గానీ ఎలాంటి ఆస్తులు కొనలేదని, ఒక్కొక్క ఆస్థి అమ్ముకున్నామని ఆయన అన్నారు. ఈరోజు కాకపోతే రేపు వ్యాపారం చేసుకుంటామని, కానీ రాజకీయాన్ని వ్యాపారంగా మార్చేసింది మీరేనని భరత్ అన్నారు. మీకు రాజకీయ భిక్ష పెట్టిన గోరంట్ల బుచ్చయ్య చౌదరిని తూలనాడిన తీరు దారుణం అన్నారు.

2009లో గోరంట్లకు వెన్నుపోటు పొడిస్తే, పార్టీనుంచి తప్పించారని ఆయన అన్నారు. అప్పుడు వైసిపిలో చేరి, అతివినయం చూసి వైసిపి ఎమ్మెల్సీ తీసుకుని వెంటనే గోడ దూకేసి టిడిపిలోకి చేరారని, నిజానికి ఆరోజు వైసిపిలో చేర్చుకోకపోతే మీ పరిస్థితి ఏమిటని భరత్ ప్రశ్నించారు. మీ చరిత్ర, మీ విశ్వసనీయత ఏమిటో అందరికీ తెలుసునని, ఎవరూ చరిత్రను మరిచిపోరని అయన అన్నారు. ఎర్రన్నాయుడు కూతురుగా టికెట్ టిడిపిలో టికెట్ ఇవ్వడం మీ రాజకీయ పునాది అనిభరత్ ఎద్దేవా చేసారు. వెన్నుపోటు పొడిచి పార్టీ మారడం ద్వారా పునాది ఏర్పడిందన్నారు.

## జిల్లాలో 680 మినీ గోకులం నిర్మాణానికి గాను ఇప్పటి వరకు 304 షేడ్స్ నిర్మాణం పూర్తి చేశాం.

**రైతుపక్షపాతిగా రైతులకు మంచి చేయాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుంది.**
**గ్రామంలో 1.85 లక్షలతో నిర్మించిన గోకులాన్ని ప్రారంభించి, అనంతరం సంక్రాంతి సంబరాల వేడుకల్లో....**
**- మంత్రి కందుల దుర్గేష్ - కలెక్టర్ పి ప్రశాంతి**





ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు

రైతు పక్షపాతిగా రైతులకు మంచి చేయాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిబద్ధతతో వారి మేలుకోరి పనిచేస్తోందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొ న్నారు. శనివారం నిడదవోలు మండలం విజ్జేశ్వరం గ్రామంలో రు. 1.85 లక్షలతో నిర్మించిన మినీ గోకు లాన్ని మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సాంప్రదాయ పద్ధతిలో గోమాతకు పూజలు నిర్వహించి, పొలంలో వరి నాట్లను స్వయంగా నాటి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం ఎడ్ల బండి పై గ్రామంలోకి విచ్చేసి సంక్రాంతి వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు. మహిళలు చిన్నారులు వేసిన ముగ్గులను, సాంప్రదాయ పద్ధతిలో హరినామం చేస్తున్న హరిదాసు సంకీర్తన ను ఆసక్తిగా తిలకించి, భోగి మంట లను వెలిగించి ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం స్థానిక కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 12500 మినీ గోకులాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం ద్వారా రాష్ట్రంలో పశు సంపద అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. అదే క్రమంలో తూర్పు గోదావరి జిల్లాలో 680 మినీ గోకులం నిర్మాణం కోసం రూ.15 కోట్ల 59 లక్షలతో చేపట్టిన పనుల్లో ఇప్పటి వరకు రూ.6 కోట్ల 18 లక్షల వ్యయంతో 304 షేడ్స్ నిర్మాణం పూర్తి చేసామన్నారు. రైతు పక్షపాతిగా రైతులకు మంచి చేయాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలను ఒకే రోజు ప్రారంభించే కార్యక్రమాన్ని నిన్నటి రోజున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం వేదికగా ప్రారంభించారని పేర్కొన్నారు.. పాడి రైతులకు ఎంతో అవసరం అయ్యే గోకులాలను గత అయిదేళ్ల పాలనలో కేవలం 268 నిర్మిస్తే, ఎన్డీయే కూటమి ప్రభుత్వం కేవలం ఆరు నెలల్లోనే 12,500 నిర్మించి పాడి రైతులకు అండగా నిలిచిందని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.నిడదవోలు నియోజకవర్గం లో 128 గోకులాలు మంజూరు కాగా ఇప్పటివరకు రు. 1కోటి 13 లక్షల రూపాయలతో 54 గోకులాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మన సంప్రదాయ పండుగలను భవిష్యత్తు తరాలకు అందించటానికి చొరవ చూపాలని, ఇటువంటి వేడుకల్ని నిర్వహించి నందుకు నిర్వాహకులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న, అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో రు. రు.15.59 కోట్ల రూపాయలతో 680 గోకులాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. సంక్రాంతి వేళ పొలంలో వరి నాట్లు వేసి, మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు జిల్లా ప్రజలకి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలు మద్దంశెట్టి వరలక్ష్మి, తిర్నాతి నాగమణి, దొడ్డిపట్ల భవాని, దేవరపల్లి హేమ సుందరికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, డ్వామా పి డి ఎ. నాగ మహేశ్వర రావు, గ్రామ సర్పంచ్ తిక్కా శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ జూనియర్ కాలేజీ లో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు...!

**నాలుగు రోజులుగా విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు.**
**మంత్రి సుభాష్ ప్రశంసలు అందుకున్న విద్యాసంస్థలు.**





ప్రజాభూమి ,రామచంద్రపురం.

రానున్న సంక్రాంతి పురస్కరించుకుని ముందస్తు వేడుకల్లో భాగంగా సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా మోడ్రన్ విద్యాసంస్థలు గత నాలుగు రోజులుగా విద్యార్థుని విద్యార్థులచే పలు రకాల కార్యక్రమాలు నిర్వహించడం ఆ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సైతం ప్రశంసలు అందజేయడం వంటి పరిణామాలు ఈ సంవత్సరం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మోడరన్ విద్యాసంస్థలకు ప్రత్యేకతను సంతరించుకుంది. ఇదిఇలా ఉండగా శనివారం మోడరన్ జి.ఆర్.సి జూనియర్ కాలేజీ నందు నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించి చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి వి రావు మాట్లాడుతూ రంగవల్లి పోటీల్లో 72 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. సంక్రాంతి శోభను, సంప్రదాయాలను గుర్తుచేసేలా రంగవల్లులు తీర్చిదిద్దారని ఆయన ఆనందం వ్యక్త పరిచారు. రంగవల్లిలు తీర్చిదిద్దడం అనేది గొప్ప కళ అని ఈసంధర్భంగా రావు పేర్కొన్నారు. అనంతరం రంగవల్లిలో తమ ప్రతిభను కనబరిచిన విజేతలైన విద్యార్థులకు జి.వి. రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన పూర్వక బహుమతి ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, మాట్లాడుతూ ముచ్చటైన రంగవల్లులతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి.హెచ్. శ్రీనివాస్,మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్ పాల్గొన్నారు.

## జూదాలు జోలికి వెళ్ళి వద్దు క్రీడలే మనకు ముద్దు....!

**గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్.**
**కాజులూరులో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్.**
**వాలీబాల్ టోర్నమెంట్లో తలపడనున్న 16 జట్లు .**
**విజేతలకు కప్పు ప్రైజ్ మనీ బహుమతులు.**

ప్రజాభూమి ,కాజులూరు.





సాంస్కృతి సాంప్రదాయాలకు పేరొందిన సంక్రాంతి పురస్కరించుకుని జూధాలు జోలికి వెళ్లకుండా క్రీడలు, ఆటపాటలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని గొల్లపాలెం సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన కాజులూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా యువత సంక్రాంతి పురస్కరించింది గుండాట్లో పేకాట కోడిపందాలు జోలికి వెళ్లొద్దని ఆయన సందర్భంగా హెచ్చరించారు. అలాగే ఈ విషయంలో ఎవరైనా ప్రోత్సహించిన ఆడిన చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ మోహన్ కుమార్ హెచ్చరించారు. జనసేన యువనేత అన్యం శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ విద్యుతోపాటు క్రీడలు ఎంతైనా అవసరంని క్రీడలు ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శరీరదారుఢ్యాన్ని పెంపొందించు కోవడం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు క్రీడలుపై ఆసక్తి చూపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కాకినాడ డిఎస్పీ రఘు వీర్ విష్ణు పర్యవేక్షణలో, కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో గొల్లపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై మోహన్ కుమార్, కాజులూరు యూత్ సంయుక్త ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ జిల్లా పరిషత్ హై స్కూల్ కాజులూరు గ్రౌండ్ మొదటిరోజు హోరాహోరీగా పలుజట్లు తలపడ్డాయి. మండలస్థాయిలో మొత్తం 16 జట్లు రెండు రోజులపాటు క్రీడల్లో పాల్గొంటారు అన్నారు. ఈ క్రీడల్లో విజేతలకు కప్పు తో పాటు ప్రైజ్ మనీ కూడా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ యాళ్ళ వెంకట రమణ , స్కూల్ చైర్మన్ పెంటపాటి పద్ద రాజు , యాళ్ళ రవి , కోటి హైస్కూల్ కరస్పాండెంట్ కాద కోటేశ్వర రావు, వినాయక స్కూల్ కరస్పాండెంట్ తిరగాటి కిషోర్ , వెలుగుబంట్ల శ్రీను ,చాగంటి సోమన్న , యాళ్ళ వేణుగోపాల్, ఎన్ డి ఏ కూటమి పార్టీల నాయకులు,కార్య కర్తలు , మండల స్థాయి క్రీడాకారులు,యువకులు, పాల్గొన్నారు.



## లింగాల మండల వైకాపా కన్వీనర్ గా వెంగల్ రెడ్డి (బాబు రెడ్డి)

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



లింగాల మండల వైకాపా కన్వీనర్ గా వెంగల్ రెడ్డి (బాబు రెడ్డి) ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా కేంద్ర పార్టీ కార్యాలయం నియామ కాలు జారీ చేసింది.లింగాల మండలం అంబకపల్లె గ్రామానికి చెందిన ముద్దిగారి వెంగల్ రెడ్డి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేశారు. ఆయన సతీమణి అమృత గతంలో లింగాల మండల అధ్యక్షురాలు గా పనిచేసింది. ఆయన నియామకం పట్ల లింగాల మండలంలోని నాయకులు, పలువు రు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైసీపీ మండల కన్వీనర్ గా నియమించినందుకు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఆయన తెలిపారు

## ఆర్గానిక్ ఆహారం తో ఆరోగ్యం పదిలం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని అంబకపల్లి రోడ్డు సమీపంలోని రాణి వనంలో ఈట్ ఫుడ్ కోర్టు లో శనివారం ఆర్గానిక్, మిల్లెట్స్ తో తయారు చేసిన వంటకాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లెట్స్ ప్రదర్శనను రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్గానిక్ తో పండించిన పంటల ధాన్యాలు తినడంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆయన అన్నారు. పూర్వము మన పెద్దలు కొర్రలు, అంటూ కొర్రలు, రాగులు, సొద్దలు, జొన్నలు, సాములు, ఊదలు వంటి చిరుధాన్యాలతో చేసిన వంటకాలు తిని 100 సంవత్సరాలు పైన బ్రతికిన వారు ఇంకా ఉన్నారన్నారు. ఈ ఆధునిక కాలంలో రసాయనిక ఎరువులు వేసి పండించిన ఆహార పదార్థాలు తిని అనారోగ్య పాలు అవుతున్నామన్నారు. రైతులు కూడా ఆర్గానిక్ పంటలు వైపే దృష్టి సాగించాలనపంటలు అన్నారు. శ్రీలక్ష్మి బాలాజీ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం అక్కులు గారి పల్లె గ్రామానికి చెందిన ఉదయ్ కృష్ణారెడ్డి తయారుచేసిన కషాయాలను, జీవన ఎరువులను, ఆయన పరిశీలించారు. అనంతరం సిరి సంజీవిని మినిట్స్ కేఫ్ ను ఆయన పరిశీలించి వారు తయారుచేసిన వంటకాలను రుచి చూసారు. ఇలాంటి వంటకాలు తినడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, బిపి, షుగర్, లాంటి వ్యాధులు దరిచేరమన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి ఆహారాలు అలవాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డి ఎం ఎం టి, యూనిటీ ఇన్చార్జిలు, ఐసిఆర్పిలు పాల్గొన్నారు.

## పండుగ దినాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

ప్రజా భూమి ముద్దనూరు

మండల మండల పరిధిలోని గ్రామాలలో సంక్రాంతి పండుగ దినాలలో కానీ మరెప్పుడైనా అసాంఘిక కార్యక్రమాలకు పాలు పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ మొయిద్దీన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పండుగ దినాలలో కోడి పందాలు, పేకాట, తదితర కార్యక్రమాలు పాల్పడిన, ఎవరైనా ప్రోత్సహించిన, జిల్లా అధికారుల ఆదేశానుసారం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే మేము అనుమతులు తీసుకున్నాము లే అని ఎవరైనా ప్రోత్సహిస్తే పొరపాటేనని అలాంటి అనుమతులు ఎవరికి ఇవ్వలేదని అన్నారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగలు తినాలని జరుపుకోవాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## స్పందించిన సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



రంగసముద్రం పంచాయతీలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ వద్ద మోటార్ చెడిపోవడం వల్ల మరుగుదొడ్లు వాడకంలో లేకపోవడం ప్రయాణికులు ఇబ్బంది పడడం వంటి విషయము వార్తాపత్రికలో రావడం చూసిన రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆర్టీసీ సిబ్బంది జమాల్ నాగరాజు బోస్ లను సంప్రదించి విషయం ఏమిటని ఆరా తీశారు. మోటారు చెడిపోయింది రిపేర్ కి ఇచ్చామని వాళ్ళు తెలపగా సర్పంచ్ స్పందించి మదర్ థెరెసా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డికి వాటర్ ట్యాంకర్ పెట్టాల్సిందిగా పురమాయించగా మాజీ సర్పంచ్ మాలకొండయ్య సహకారంతో వాటర్ ట్యాంక్ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో ఎప్పుడైనా సరే ప్రయాణికులకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తనకు చేతనైన పరిష్కారం అందిస్తానని ఆర్టీసీ సిబ్బందికి తెలియజేశారు. సమస్య పట్ల ఆయన తీసుకున్న శ్రద్ధ కు ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ సర్పంచి రుద్రవరం ప్రసాద్ పాల్గొన్నారు.

## మినీ గోకులాలు ప్రారంభోత్సవం

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక మండల పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మంజూరైన మినీ గోకులాలను శనివారం జమ్మలమడుగు నియోజకవర్గపు టిడిపి ఇన్ ఛార్జ్ భూపేష్ రెడ్డి శనివారం ప్రారంభోత్సవం చేశారు, ఎంపీడీవో ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవంలోనొస్సంవారి పల్లి మినహా కొసినేపల్లి , చింతకుంట, మంగపట్నం 2, గంగాదేవి పల్లి ,ఓబులాపురం,.. మొత్తం 7 మినీ గోకులాను ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధి సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసేందుకు ముందుండాలి - సివి రామన్ సైన్స్ క్లబ్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:




16 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుండాలని ప్రొద్దుటూరు సివి రామన్ సైన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంశీ కృష్ణ, అల్లాబకష్ పిలుపునిచ్చారు. సర్ సివి రామన్ సైన్స్ క్లబ్, ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక వైవిఎస్ మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్ నందు రక్త వర్గ పరీక్షలు మరియు హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు వంశీ కృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యవంతులు 16 నుండి 60 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు అవసరమైన వారికి రక్తం దానం చేసే దాతలు గా ఉండాలని కోరారు. క్లబ్ సెక్రటరీ అల్లా బకష్ మాట్లాడుతూ హీమోగ్లోబిన్ శాతం ఆరోగ్యవంతులకు 14-17వరకు ఉండాలని, 9శాతం కన్నా తగ్గితే అనీమియాతో బాధ పడతారని, మంచి సంతులిత ఆహారం తీసుకుని హీమోగ్లోబిన్ పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్, మొత్తం 40 మంది ఉపాధ్యాయులు, పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి, రవి ప్రకాష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్ అభిషేక్ రెడ్డి పార్థివదేహానికి పులివెందులలోని ఆయన నివా సంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ అభిషేక్ రెడ్డి చిన్న వయసు లోనే అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాక రమన్నారు. గత ఎన్నికలలో వైఎస్ అభిషేక్ రెడ్డి, జగనన్న గెలుపు కోసం నా గెలుపు కోసం అహర్ని శలు కష్టపడిపని చేశారన్నారు. వైయస్ అభిషేక్ రెడ్డివిద్యాభ్యాసం పులివెందుల పట్టణంలోనిరిషి విద్యానికేతన్, బిషప్ కాటన్స్ బాయ్స్ స్కూల్, బెంగుళూరు లో చదవడం జరిగిందన్నారు. ఎంబీబీ ఎస్ 2011-మమత మెడికల్ కాలేజీ, ఖమ్మం పూర్తిచేయడం జరిగిందన్నారు. ఆర్థోపెడిక్స్ పీజీ , వైదేహీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బెంగుళూరు లో కంప్లీట్ చేయడం జరిగిందన్నారు.కర్ణాటక రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ లో టాపర్ గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించా రన్నా రు.పులివెందులలోని ఈసీ గంగిరెడ్డి మెడికల్ సెంటర్ లో వైద్యుడిగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందారన్నారు.విశాఖ పట్నంలో ఆయన ప్రాక్టీస్ చేస్తూ మంచి ఆర్థోపెడి షియన్ గా పేరు తెచ్చుకున్నారన్నారు.రాజకీయా లలోకి అడుగు పెట్టినపుడు వైయస్ అభిషేక్ రెడ్డి వైఎస్సార్సీపీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం లింగాల మండలానికి ఇంఛార్జిగా బాధ్యతలు చేపట్టి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, నా గెలుపుకు కృషి చేశారన్నారు. పులివెందుల నియోజకవర్గంలో యువ నాయకుడిగా మంచి గుర్తింపు పొందారున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ కుటుంబ సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాథలకు అండగా...సేవలు మెండుగా - వివేకానందుని బాటలో 14 ఏళ్ళుగా సేవలు

### - నేడు జాతీయ యువజన దినోత్సవం

ప్రజాభూమి పోరుమామిళ్ల:






అదొక మారుమూల కుగ్రామం. అతి సామాన్యమైన పేద రైతు కుటుంబంలో జన్మించాడు ఆ యువకుడు. చదువుకోవడానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంగా మారిన తన జీవిత లక్ష్యాన్ని సాధించడానికి చిన్న చితక పనులు చేసి విద్యను అభ్యసించాడు.. తాను చదువుతున్న సమయంలోనే స్వామి వివేకానందుడి గురించి తెలిసి తన జీవితం తన కోసం కాదని, నలుగురికి మంచి చేయడం కోసం ఉపయోగపడాలని నిర్ణయించుకుని వివేకానంద ఫౌండేషన్ అనే సంస్థ స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించాడు ఆ యువకుడు. ఒక వైపు సామాజిక సేవ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. తనకు వచ్చే జీతంలో సగభాగాన్ని సేవ కోసం కేటాయించుకున్నాడు. సేవ చేయడానికి పేదరికం, వయస్సు, ఉద్యోగం ఇవేవి అడ్డం కాదని, మంచి మనసుంటే చాలు అని నిరూపిస్తున్నాడు. గత 14 సంవత్సరాలుగా అలుపెరుగుకుండా అనాథలకు, పేదలకు, విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆ యువకుడే పాపిజెన్ని రామకృష్ణారెడ్డి. తన లాంటి భావజాలం కలిగిన దాదాపు 50 మంది సభ్యులతో, స్వచ్ఛందంగా సాయం చేసే దాతల సహకారంతో తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇవి... జన్మనిచ్చిన తల్లి, జన్మకు కారణమైన తండ్రి, జన్మించిన ఊరు జీవితాంతం గుర్తుంచుకోవాలనే ఈ అభిప్రాయాన్ని నరనరాన జీర్ణించుకున్న రామకృష్ణారెడ్డి తాను పుట్టిపెరిగిన తెల్లపాడు గ్రామంలో ఎన్నో ఏళ్ళుగా ఉంటున్న నాటుసారా మీద ఉద్యమం చేపట్టి సంపూర్ణ మద్యపాన నిషేధం చేయగలిగారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి ఏటా చలికాలంలో అనగా నవంబర్ నెలలో రోడ్ల మీద ఉండే అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేసి ఆసరాగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 3000 మంది నిరాశ్రయులకు దుప్పట్లు అందించి తమ సేవాభావం చాటుకున్నారు. కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండల పరిసరాల్లో మరణించిన 57 మంది అనాథలకు అన్ని తామై సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి ఆత్మ బంధువులయ్యారు. ఫ్రీజర్ బాక్సు, వైకుంఠ రథం ఏర్పాటు చేసి పేదల అంతిమసంస్కారాలకు సహకారం అందిస్తున్నారు. ఆకలితో అల్లాడేవారికి అన్నదానాలు చేస్తూ ఆకలిని తీరుస్తున్నారు. కష్టాలతో సతమతమవుతున్న నిరుపేదలకు నిత్యావసర సరుకులు ఇస్తూ భరోసా కల్పిస్తున్నారు. 67 ప్రభుత్వ పాఠశాలల్లోని 3,182 మంది పేద విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు వంటి విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు 4,700 కెరీర్ గైడెన్స్ పుస్తకాలను, పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు చదువుపరంగా తమ వంతు సహాయం చేసి బాసటగా నిలుస్తున్నారు. యువతలో, విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించాలని 160 పైగా వ్యక్తిత్వ వికాస సదస్సులు నిర్వహించారు. తొమ్మిది, పది, ఇంటర్ పిల్లలకు తల్లిదండ్రుల ప్రాముఖ్యత గురించి తెలిసేలా వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేస్తున్నారు. గ్రామాల్లో యువత సహకారంతో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. రక్తదానం పట్ల చైతన్యం తీసుకువస్తున్నారు. ఆపదలో, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం సమకూరుస్తున్నారు. గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో శ్రమదానం చేసి మొక్కలు నాటి, సంరక్షిస్తున్నారు. ఏటా వివేకానందుడి జయంతిని చాలా ఘనంగా జరుపుతున్నారు. సమాజంలోని స్ఫూర్తి వంతమైన 420 మందిని గౌరవంగా సత్కరించారు. నిరుపేదలు కలిగిన రామాయ్యపల్లె, వరికుంట్ల కాలనీల్లో పలు సేవలు చేస్తున్నారు. నిత్యావసరాలు, బట్టలు, చెప్పులు, దుప్పట్లు వంటివి అందిస్తున్నారు. కరోనా సమయం లో 136 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందచేశారు. ఓబుళాపురం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున ప్రశాంతమైన వాతావరణంలో వివేకానంద సేవాశ్రమంను ఏర్పాటు చేసి అనాథలకు ఉచితంగానే ఆశ్రయం కల్పించి అండగా నిలుస్తున్నారు. మలమూత్రాలు, పురుగులు పట్టినవారికి సైతం సేవలందిస్తూ మానవత్వాన్నికి ఊపిరి పోస్తున్నారు. వీరు చేస్తున్న సేవలకు నిదర్శనంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు 100 కి పైగా పురస్కారాలు అందించడం గర్వించదగిన విషయం.

### అభాగ్యులకు ఆశ్రయమిస్తాం

ఆదరణ లేని అభాగ్యులకు, వృద్ధులకు, వికలాంగులకు మరియు అంత్య దశలో ఉన్నవారికి ఆహారం తో పాటు ఆప్యాయతను పంచుతున్నాము. ఎక్కడ ఆదరణ లేని వారు కనపడినా 8897292237 అనే ఫోన్ నెంబర్ కు తెలియచేస్తే మా సేవాశ్రమంలో ఆశ్రయం కల్పించి కొత్త జీవితాన్ని ఇస్తాం. దాతల సహాయంతో అన్ని రకాల వసతులు సమకూర్చుకుంటున్నాం. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేసేందుకు కృషి చేస్తాం. దాతల సహకారం, ఆత్మీయుల ప్రోత్సాహం మరువలేనిది.పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, వ్యవస్థాపకులు, వివేకానంద సేవాశ్రమం

## వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి, టిడిపి నాయకులు,

ప్రజాభూమి, పులివెందుల



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహానికి పులివెందు ల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి, సింహాద్రిపురం మండ లం టిడిపి ఇంచార్జ్ మారెడ్డి జోగిరెడ్డి, పులివెందు ల మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకట్రా మి రెడ్డి, మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, సారెడ్డి గంగాధర్ రెడ్డిలు పలువురు టిడిపి నాయకులు నివాళు లు అర్పించారు.అస్వస్థ తకు గురైన అభిషేక్ రెడ్డి చికిత్స పొందుతూ శుక్ర వారం తుదిశ్వాస విడిచారు.అభిషేక్ రెడ్డి కుటుం బంతో ఉన్న సన్నిహిత సంబంధాల నేపథ్యంలో శనివారం టిడిపి ఇన్ చార్జి బిటెక్ రవి వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బిటెక్ రవి మాట్లాడుతూ అభిషేక్ రెడ్డి మృతి చాలా బాధాకరమన్నారు. వై ఎస్ ప్రకాష్ రెడ్డి కుమారుడు పాల్ రెడ్డి కూడా 35 సంవత్సరా ల్లోనే అర్ధాంతరంగా చనిపోవడం జరిగిందని, పాల్ రెడ్డి చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగిలిందని, నా రాజకీయ ఎదుగుదలకు పాల్ రెడ్డి ఎంతో సహకరించారన్నారు. మా కుటుంబానికి వైయస్ ప్రకాష్ రెడ్డి కుటుంబానికి మంచి సంబం ధాలు ఉన్నాయని, చిన్న వయసులో అభిషేక్ రెడ్డి మృతి చాలా బాధాకరం అన్నారు. అభిషేక్ రెడ్డి ఆత్మ ఎక్కడున్నా శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాసిం వలి, సమ్మద్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పశువుల రక్షణకు గోకులం షెడ్లు ప్రారంభం- షెడ్లు నిర్మాణం కోసం 90 శాతం రాయితీ

### - టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



పశువుల రక్షణకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్లను వేంపల్లె టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. శనివారం మండలంలోని అలిరెడ్డిపల్లి, కుమ్మరాంపల్లి, కుప్పాలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గోకులం షెడ్లను టిడిపి నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 26 మంది రైతులు గోకులం షెడ్లను దరఖాస్తు చేసుకోగా.. అందులో 15 గోకులం షెడ్లు పూర్తిగా నిర్మితమైనట్లు, మిగిలినవి వివిధ దశల నిర్మాణంలో ఉన్నట్లు పశుసంపర్ధశాఖ ఏడి డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. అలాగే రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు రక్షణగా షెడ్లు నిర్మించుకునేందుకు రైతులకు 90 శాతం రాయితీతో కూడిన గోకులం షెడ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలకృష్ణారెడ్డి, తెలంగాణ వలి, వేమకుమార్, దక్కారమేష్, మడక శ్రీను, భాస్కర్, ప్రసాద్, చందు, శివ, పశు సంపర్థక సహాయకులు మణిశంకర్ రెడ్డి, వనజ తదితరులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రం ను దర్శించుకున్న శ్రీశైలం ఇంచార్జ్

ప్రజాభూమి, చక్రాయపేట



చక్రాయపేట మండలం గండిక్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని నంద్యాల జిల్లా శ్రీశైలం దేవస్థానం ఇంచార్జ్ యర్రబండ్ల యుగంధర్ రెడ్డి, శిరీష దంపతులు దర్శించుకున్నారు. శనివారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి గండి శ్రీ వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గండిక్షేత్రం ఆలయ చరిత్ర గురించి ఆయనకు వారి కుటుంబ సభ్యులకు వివరించారు. అనంతరం వేంపల్లి పట్టణంలోని పాపాఘ్ని నది అవతల వెలసిన ఎద్దుల కొండ శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం ను సందర్శించారు. అక్కడ వెలసిన వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు స్వామి వారిని దర్శించుకున్న వారిలో కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి, టిడిపి యువ నాయకులు శివకృష్ణా రెడ్డి, హరికుమార్ రెడ్డి, ఆకుల సురేష్ తదితరులు ఉన్నారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# వడ్డే ఓబన్న ఆశయాలు స్ఫూర్తిగా పనిచేద్దాం

- ఏ.ఆర్.అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో డి.పి.ఓ.లో జయంతి వేడుకలు



ప్రజాభూమి, అనంతపురము

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి భారతదేశానికి వచ్చి పాలన సాగించిన బ్రిటీష్ వారిపై వీరోచితంగా పోరాడి అమరుడైన స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విధులు నిర్వర్తిద్దామని ఏ.ఆర్. అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా పోలీస్ సిబ్బందికి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఏ.ఆర్. అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషాతో పాటు, ఏ.ఆర్. డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డిలు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసంద ర్భంగా ఏ.ఆర్. అదనపు ఎస్పీ మాట్లాడుతూ,భారత దేశాన్ని బ్రిటిష్ వారి దాస్య శృంఖలాలు నుంచి విముక్తి కలిగించేం దుకోసం వడ్డే ఓబన్న చేసిన వీరోచిత పోరాటం యావత్తు తెలుగుజాతి గర్వించదగ్గదని కొనియాడారు. స్వాతంత్ర్యం కోసం ఉయ్యాలవాడ నరసింహరెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని ప్రస్తుతించారు. బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి వీర మరణం పొందిన వడే ఓబన్న జీవితం ఆదర్శనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.లు దేవానంద్, వెంకటెష్, ఆర్.ఎస్ ఐ జాఫర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి


-నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని హిందూపురం నియోజక వర్గం దీపికా వేణు రెడ్డి సూచించారు. నూతనంగా మండల కన్వీనర్లు గా నియమితులైన నాయకులు శనివారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. హిందూపురం పట్టణ ఏ బ్లాక్, బి బ్లాక్ కన్వీనర్ గా సి.ఎన్.పి. నాగరాజు, మన్సూర్ ఖాన్ నియమితులయ్యారు. అదేవిధంగా హిందూపురం రూరల్ మండలం కన్వీనర్ గా సంతేబిదనూరుకు చెందిన రాము, లేపాక్షి మండల కన్వీనర్ గా ఎస్. ని సార్ నియమితులు కాగా పార్టీ జిల్లా కార్యదర్శిగా తిప్పేరుద్రయ్య, కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, మణేసముద్రం గిరి, జిల్లా అధికార ప్రతినిధిగా కొల్లకుంట శివశంకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయా నాయకులు సమన్వయకర్తను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించారని, పార్టీ పట్ల అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికల్లో విజయధంకా మ్రోగించి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడమే మన ముందు ఉన్న లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ లో వడ్డే ఓవన్నకు ఘన నివాళి



ప్రజాభూమి, అనంతపురము

వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రధాన సమావేశ మందిరంలో జయంతోత్సవం కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా ఓబన్న చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, రైతులనుంచి శిస్తు వసులు చేయడం, వస్తు మార్పిడికి విరుద్ధంగా డబ్బులు కట్టాలంటూ దేశ ప్రజలను బ్రిటీషు వారు హింసించేవారన్నారు. దీనికి వ్యతిరేకంగా 1845లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాయకత్వంలో ఉద్యమం మొదలైంది. ఆయన వెంట ప్రజలు సాయుధులై నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామ చంద్రా రెడ్డి, కార్యాలయ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి జిల్లా కమిటీలో భూమిరెడ్డి సునీతమ్మకు చోటు

ప్రజాభూమి, పుట్లూరు.



అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి కమిటీలో పుట్లూరు మండలానికి చెందిన భూమి రెడ్డి సునీతమ్మకు చోటు దక్కింది. సెక్రటరీ ఆర్గనైజేషనల్కు ఆమె నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు విడుదల చేసింది. గతంలో వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా, పుట్లూరు ఎంపీటీసీగా, సింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా భూమిరెడ్డి సునీత పనిచేశారు

# వైకాపా కన్వీనర్ కు ఘన సత్కారం.

ప్రజా భూమి, లేపాక్షి



లేపాక్షి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సయ్యద్ నిసార్ అహమ్మద్ కు వైకాపా నాయకులు ,కార్యకర్తలు శనివారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సయ్యద్ నిసార్ అహ్మద్ను లేపాక్షి మండల కన్వీనర్ గా నియమించింది. దీంతో మండల ఉపాధ్యక్షులు ఆంజనరెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వైకాపా నాయకులు మాట్లాడుతూ, సయ్యద్ నిసార్ అహ్మద్ వైకాపా పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఎలాంటి పదవులు ఆశించకుండా నిస్వార్థంగా పార్టీలో పని చేశారన్నారు. అతని సేవలను గుర్తించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం నిసార్ అహమ్మద్ ను లేపాక్షి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయనను వైకాపా నాయకులు, కార్యకర్తలు పూలమాలలు శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కన్వీనర్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బషీరహ్మద్, శంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లేపాక్షి రామాంజనేయులు, శ్యాం ప్రసాద్ రెడ్డి, చోళ సముద్రం వైస్ సర్పంచ్ చంద్ర లతోపాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న ఆశయాలను కొనసాగిద్దాం -ఘనంగా నివాళులర్పించిన వడ్డెర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రేనాటి వీరుడు వడ్డే ఓబన్న ఆశయాల సాధన కోసం అందరూ ఐక్యమత్యంతో కృషి చేద్దామని వడ్డెర్లు పేర్కొన్నారు. వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని శ్రీకంఠాపురం సర్కిల్లో ఉన్న విగ్రహానికి వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో వడ్డెర సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు పాల్గొని నాయకులు మాట్లాడతూ, రాష్ట్ర ప్రభుత్వం ఓబన్న జయంతి ని జనవరి 11 న అధికారికంగా ప్రకటించడం సంతోషదాయకమన్నారు. ఓబన్న చరిత్ర సమాజానికి తెలిసేలా ప్రభుత్వం తీసుకున్న చర్యల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రేనాటి వీరుడు ఉయ్యాల వాడ నర్సింహా రెడ్డి అనుచరిడిగా వడ్డే ఓబన్న నంద్యాల జిల్లా లోని సంజ మాల చెందిన వడ్డే సుబ్బయ్య, సుబ్బమ్మ లకు ఓబన్న 1807 న జనవరి 11 జన్మించినారని, వడ్డే ఓబన్న తెల్ల దొరలను ధైర్యంగా ఎదుర్కొని పేద వర్గాలకు అండగా నిలిచారన్నారు. అలాంటి వారిని జయంతి చేసుకోవడం చాలా ఆనందకరమని కొనియాడారు. వడ్డెర నాయకులు దుర్గ నవీన్, మంజుల ప్రసాద్, రంగప్ప మాట్లాడుతూ, ఇలాంటి సంతోషకరమైన జయంతిని వడ్డెర్లు గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర కూటమి నాయకులకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సవితమ్మ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు, ఎమ్మెల్యే కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర బోయ కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, నెట్టప్ప, అమర్నాథ్, ప్రెస్ వెంకటేష్, మోద శివ, టైలర్ గంగాధర్, కౌన్సిలర్లు సతీష్ గిరి, అయూబ్, వెంకటేష్, సునీల్ కుమార్ దుర్గ నాని, వడ్డెర నాయకులు అక్కులప్ప, వెంకటేష్, నాగరాజు, శివగోవింద్, నారాయణ స్వామి, మంజునాథ్, గంగాధర్ జయచంద్ర, మురళి గురుశంకర్, నందీష్ రాజా నాగేంద్ర, హరీష్, జ్యోతి, పురుషోత్తం, నవీన్, గంగాధర్, హరి, ప్రజా సంఘ నాయకులు లైఫ్ వరల్డ్ ఉదయం కుమార్, ఉమర్ ఫరూక్, చైతన్య గంగిరెడ్డి, శ్రీరాములు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# స్వతంత్ర పోరాట వీరుడు వడ్డే ఓబన్న :జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవం

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించి బ్రిటిష్ వారిపై పోరుసల్పిన వీరుడు స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని జిల్లా కలెక్టర్ శ్లాఘించారు. స్థానిక కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో శనివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి., జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, కడప ఆర్టీసీ రీజినల్ చైర్ పర్సన్ పూల నాగరాజు, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వడ్డే ఓబన్న ఒక కులానికి, ప్రాంతానికి చెందినవాడు కాదని, ఆంధ్ర రాష్ట్రానికి నాయకుడు మాత్రమే కాదని, భారతదేశానికి స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన ఒక వీరుడు అని అన్నారు. . బీసీ వెల్ఫేర్ కింద ఆరు రకాల కార్పొరేషన్లు ఉన్నాయని, వాటన్నిటికీ ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక ఇచ్చిందని, దానిని జిల్లాలో కూడా అమలు చేస్తున్నామన్నారు. అందరూ బాగా చదువుకోవాలని, మంచి స్థాయిలో ఉద్యోగం సంపాదించాలని కోరుకున్నారు. వడ్డెర కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వతంత్రోద్యమంలో వడ్డే ఓబన్న కీలకంగా పని చేశారని, బ్రిటిష్ వారు ఒక గ్రామాన్ని ఆక్రమించుకున్న సమయంలో అందరు కులస్తులతో కలిసి విరోచితంగా పోరాడారన్నారు. వడ్డే ఓబన్న జీవిత చరిత్ర గురించి భావితరాల పిల్లలు అందరికీ తెలియజేయాలన్నారు. అలాగే ఈరోజు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కూడా జరుపుకుంటున్నావ న్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి సుభాషిని, జెడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, డ్వామా పీడీ సలీం భాష, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, వడ్డెర కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

-భారత విద్యార్థి సమాఖ్య నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




సంక్రాంతి సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్.ఎఫ్. ఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించిందన్నారు. అయితే పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సెలవులు కూడా ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఆవేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలలో ప్రత్యక్ష ఆందోళనలు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హుస్సేన్, ఆఫ్రిద్, మంజునాథ్, సురేష్, హుసేన్, మహేష్, బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.



# గోకులం భవనాలు పాడి రైతులకు ఎంతో ఉపయోగకరం.

ప్రజాభూమి, లేపాక్షి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గోకులం భవనాలు, కోళ్ల షెడ్లు రైతులకు ఎంతో ఉపయోగకర మని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప పేర్కొ న్నారు. శనివారం మండల పరిధిలోని కోడి పల్లి గ్రామంలో రెండు గోకులం భవనాలను ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఉపాధి హామీ కింద సబ్సిడీతో మంజూరు చేస్తున్న గోకులం షెడ్లను, కోళ్ల ఫారాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, సర్పంచ్ మంజునాథ్, ఎంపీటీసీ గంగాధర్, టిడిపి నాయకులు నాగరాజు, రాజశేఖర్ రెడ్డి, ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్, ఉపాధి హామీ ఏపీవో రవికుమార్, సచివాలయ సిబ్బందితోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జీవిత చరిత్ర పై పుస్తకావిష్కరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జీవిత చరిత్ర కవి అబ్దుల్ అజీజ్ రచించిన పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు. పట్టణంలోని శ్రీకంఠాపురం సర్కిల్ లో ఉన్న వడ్డే ఓబన్న విగ్రహం వద్ద లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఓబన్న సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ తన నైపుణ్యంతో ఎదిగారన్నారు. స్వాతంత్ర సమరంలో పాల్గొని ప్రజలను చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించాలని కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఓబన్న ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు ప్రసాద్, రంగప్ప, నాగరాజు, స్థానిక కౌన్సిలర్ మంజుల, అశ్వర్థప్ప, దుర్గ నాని, నవీన్, సునీల్, జయ, ప్రజా సంఘాల నాయకులు చైతన్య గంగిరెడ్డి, ముస్లిం నగారా అధ్యక్షుడు ఉమర్ ఫరూక్, ఆర్య వైశ్య సంఘం నాయకులు రవీంద్రుడు, బహుజన సమాజ పార్టీ నాయకులు శ్రీరాములు, సీపీఐ నాయకులు వినోద్, ఘంటసాల కళామందిర్ నాయకులు లోకేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

–మోకాళ్లపై నిలబడి నిరసన

–సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్.పి.శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్.పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు గడుస్తున్నా నేటికీ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపో వడం చాలా అన్యాయమని, సమ్మె కాలం నాటి ఒప్పందాలకు సంబంధించిన జిఓలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు రెండో రోజు శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిరసన తెలిపి, రిలే దీక్షలు చేపట్టారు. దీక్షలకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్.పి. శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ రాము మద్దతు పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, గతంలో మున్సిపల్ కార్మికులు చేసిన పోరాటానికి నాటి ప్రతిపక్షం, ప్రస్తుత అధికార ప్రభుత్వ టిడిపి నాయకులు కార్మికులకు మద్దతు తెలిపారని, తక్షణమే గత సమ్మె హామీలైన రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.75వేల కు పెంచాలని, రిటైర్మెంట్ వయసు 62ఏళ్లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కార్మికులకు వర్తింపజేయాలని, దహన సంస్కార ఖర్చులకు ఇచ్చే మొత్తాన్ని రూ.20వేలకు పెంచడం, కోవిడ్–19లో ప్రాణాలు తెగించి పనిచేసినటువంటి కార్మికులకు న్యాయం చేయాలని,జిఓను అమలు చేసి ఇంజనీరింగ్ సెక్షన్ లో గల కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. జిఓ 36ను అమలు చేసి క్లాప్ డ్రైవర్లకు జీతాలు చెల్లించాలని కోరారు. మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. న్యాయమైన పనిముట్లు కార్మికులకు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. న్యా యమైన డిమాండ్లు నెరవేర్చుకునేం దుకు ఎంతటి పోరాటాలకైనా సిద్ధ మవుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి జగ దీష్, అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, ఉపాధ్య క్షుడు రామచంద్ర, రామంజప్ప, జాయింట్ సెక్రెటరీ చంద్ర, కమిటీ సభ్యులు కవితమ్మ, గంగరత్న, ఓబులమ్మ, సుబ్బ లమ్మతో పాటు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677